ఆంధ్రజ్యోతి
3 వరంగల్
ఆదివారం 2 జూన్ 2024





తిరగబడ్డ.. పోరుగడ్డ!

తెలంగాణ ఉద్యమంలో 'వరంగల్' కీలక పాత్ర

- ఎందరో ఆత్మబలిదానం
- ఊపునిచ్చిన మూడు సభలు
- కీలక భూమిక పోషించిన కేయూ
- జాక్‌తో ఏకమైన ఉద్యోగులు
- ఆటా పాట, వంటావార్పుతో హోరెత్తిన రోడ్లు
- చెరగని ముద్రగా మానుకోట ఘటన..
- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేళ్లు

5



రైల్‌రోకోలో పాల్గొన్న ఉద్యమకారులు

లాఠీ దెబ్బలు, తూటాలను సైతం లెక్కచేయని మొండితనం.. ప్రాణత్యాగాలను సైతం లెక్కచేయని స్వరాష్ట్ర ఆకాంక్ష.. ఆంధ్రా పాలకుల చేతుల్లో నలుగుతున్న తల్లి తెలంగాణకు విముక్తి కల్పించాలన్న ధృఢ సంకల్పం.. విజయమో, వీరస్వర్గమో అన్న రీతిలో సాగిన పోరు.. ఎగిసేటి సంద్రంలా.. దూకే కెరటంలా సాగిన మహోన్నత పోరాటం.. స్వరాష్ట్ర సాధనతోనే తమ బతుకులు బాగుపడుతాయన్న నమ్మకం.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక ఎజెండాగా సాగిన గొప్ప పోరాటం. చినుకు చినుకు కలిసి మహాసంద్రంగా మారినట్లుగా పిడికెడు మందితో ప్రారంభమైన ఉద్యమం.. ప్రపంచంలో అతిపెద్ద ప్రజా పోరాటంగా రూపుదిద్దుకుంది. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ తొలి, మలి ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు అద్వితీయమైన పాత్రను పోషించారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన ఎన్నో కీలక ఘట్టాలు, భారీ బహిరంగ సభలు, సదస్సులు వరంగల్ జిల్లా కేంద్రంగానే సాగాయి. ఉద్యమం సందర్భంగా తీసుకున్న ప్రతీ కీలక నిర్ణయం, ఇచ్చిన పిలుపునకు ఉమ్మడి వరంగల్ వేదికగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ఎలుగెత్తుతూ నిర్వహించిన భారీ బహిరంగ సభలకు ఓరుగల్లే వేదికైంది. తెలంగాణలోని అన్ని జిల్లాల కన్నా మిన్నగా వరంగల్ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటి పోరాట గురుతులు, అమరుల ఆత్మబలిదానాలు, పలు కీలక ఘట్టాలపై ప్రత్యేక కథనం..

- ఆంధ్రజ్యోతి, హనుమకొండ

శనివారం ఉష్ణోగ్రత
గరిష్ఠం: 43.0°C
కనిష్ఠం: 30.0°C

JB JUNIOR COLLEGE
Above Swayamvar, Beside Mithai Wala, Opp: Nakkalagutta Water Tank, HNK
Cell : 9440663566, 9391660036
WANTED
Clerk cum Computer Operator
JUNIOR TEACHING STAFF
Maths • Economics • Commerce
WALK IN INTERVIEWS
From 3rd June onwards
B/W 11:00 am - 04:00 pm


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మాంటిస్సోరి హైస్కూల్ E/M నర్సంపేట

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి
గీసుగొండ మం॥, వరంగల్ జిల్లా

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
సెల్: 9550894404, 8886614400
Sri Pearls
శ్రీ పెరల్స్
1 గ్రామ్ & ఫ్యాషన్ జ్యూవెలర్స్

వేడుకల సందర్భంగా విద్యుద్దీపాలతో ధగధగలాడుతున్న వరంగల్ కలెక్టరేట్





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మండ శ్యాం గౌడ్

WANTED TEACHERS
WALK IN INTERVIEW
FOR ACADEMIC YEAR 2024 - 25
Primary, Highschool & IIT Foundation For all Subjects, Each Subject 02 Teachers, Tutors 02
Interview : on 3rd & 4th June 2024
Timings : 10.00am to 5.00pm
Venue :
TALENT HIGH SCHOOL
FORT ROAD, WARANGAL.
Cell : 9848294824

Wanted Teachers
High School: Science, English, Maths, Telugu
Primary: All Subjects
Pre-Primary: Experienced Female Candidates
PET & Receptionist
Date of Interview:
03-06-2024
CHAITANYA
MODEL HIGH SCHOOL
Parkal, Cell: 7337069698

Make a Smart Choice
TS-bPass APPROVED PLOTS
TLP No. 330015/LP/GP/214234/0008/2023
మెగా వెంచర్
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిని ఆనుకొని వరంగల్ ఔటర్ రింగ్ రోడ్‌కు అతి చేరువలో
BOOKINGS OPEN
మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు అతి చేరువలో
బ్యాంక్ లోన్ సౌకర్యం తక్షణ రిజిస్ట్రేషన్ కలదు
శ్రీ లక్ష్మి నివాస్
డెవలపర్స్ వారి
లే - అవుట్ ప్లాట్స్
గ్రా॥ పున్నేలు, మం॥ ఐనవోలు, హన్మకొండ జిల్లా
Cell : 93477 49010, 93477 46461

రాష్ట్ర అవతరణ వేడుకలకు ముస్తాబు

వరంగల్ కలెక్టరేట్, జూన్ 1: రాష్ట్ర అవతర వేడుకలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆదివారం నిర్వహించే వేడుకల కోసం కలెక్టర్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు నగరంలోని వివిధ జంక్షన్లను సుందరీకరించి, విద్యుత్ కాంతులు విరజిమ్మేలా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించనున్నారు. ఆదివారం ఉదయం 8.15 గంటలకు కలెక్టర్ పి.ప్రావీణ్య ఖిలా వరంగల్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళు లర్పిస్తారు. ఉదయం 9 గంటలకు వరంగల్ కలెక్టరేట్‌లో కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. ఉదయం 9.05 నుంచి 9.10 గంటల వరకు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ఉదయం 9.10 నుంచి 9.15 గంటల వరకు కలెక్టర్ ప్రసంగిస్తారు. గతంలో ఖిలా వరంగల్‌లోని ఖుష్‌మహల్‌లో గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించే వారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు సన్మానం లాంటి కార్యక్రమాలు లేకుండానే ఈ సారి వేడుకలు జరగనున్నాయి.

బల్దియాలోనూ ఏర్పాట్లు..

వరంగల్ కార్పొరేషన్: గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్నట్టు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల ఏర్పాట్లను శనివారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఉదయం 8గంటలకు మేయర్ గుండు సుధారాణి హాజరై జెండా ఆవిష్కరిస్తారని వెల్లడించారు. ఉద్యోగులు, ప్రజలు సక్సెస్ చేయాలని కోరారు.

ప్రాణం తీసిన రూపాయి

- బిర్యాని కొని డబ్బులు ఫోన్‌పే చేసిన ఆటోడ్రైవర్
- రూపాయి ఎక్కువ ఇవ్వడంపై స్నేహితుడు గొడవ
- తోసివేయడంతో ఆటోడ్రైవర్ తలపగిలి మృతి
- వరంగల్‌లోని గరీబ్‌నగర్‌లో విషాదం



ప్రేమ్‌కుమార్ (ఫైల్)

ఖిలావరంగల్, జూన్ 1: బిర్యాని కొనుగోలు తర్వాత రూపాయి విషయంలో స్నేహితులైన ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య మాటామాట పెరిగింది. దీంతో స్నేహితుడు నెట్టివేయడంతో అతడు బండరాయిపై పడడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. వరంగల్ లేబర్‌కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం. వరంగల్‌లోని గరీబ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ ఈసంపల్లి ప్రేమ్‌సాగర్(39) పదేళ్ల క్రితం వివాహం జరగ్గా, విడాకులయ్యాయి. ప్రేమ్‌సాగర్ తల్లిదండ్రులు గతంలోనే చనిపోగా తమ్ముడు, చెల్లి ఉన్నారు. ప్రేమ్‌సాగర్ ప్రస్తుతం గరీబ్‌నగర్‌లోని తన చెల్లి వద్ద ఉంటున్నాడు. కాగా, శుక్రవారం రాత్రి ప్రేమ్ సాగర్ లేబర్‌కాలనీ 100ఫీట్ల రోడ్‌లో చికెన్ బిర్యాన్ని కొనుగోలు చేసేందుకు అల్ మదినా బిర్యాని సెంటర్‌కు వచ్చాడు. రూ.59 బిర్యానీని కొనుగోలు చేశాడు. తనవద్ద డబ్బులు లేకపోవడంతో సెంటర్ యజమాని నబికి రూ.60 ఫోన్‌పే చేశాడు. అదే సమయంలో అక్కడే ఉన్న మరో ఆటో డ్రైవర్, ప్రేమ్‌సాగర్ స్నేహితుడు జన్ను అరవింద్ రూ.59కి బదులు రూ.60 ఎందుకు చెల్లించావని, బిల్లు కూడా రూ.59 ఉంది కదా అని సూచించాడు. రూపాయే కదా అని ప్రేమసాగర్ అనగా, మనకేమైనా పైసలు ఎక్కువ ఉన్నాయా అంటూ పేర్కొన్నాడు. ఈక్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. దీంతో ప్రేమ్‌సాగర్‌ను అరవింద్ నెట్టివేయడంతో తలకు బండరాయి తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు పేర్కొన్నారు. శనివారం మృతుడి సోదరుడు విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రూపాయి విషయంలో జరిగిన గొడవలో ఓ నిండు ప్రాణం బలికావడంతో స్థానికంగా విషాదం నెలకొంది.

బడిబాటకు వేళాయే..

- రేపటి నుంచి బడిబాట కార్యక్రమం
- 15 రోజులపాటు సాగనున్న కార్యక్రమం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 1: ప్రభుత్వ పాఠశాలలకు పునరుజ్జీవం తెచ్చేందుకు ప్రభుత్వం రూపొందించిన బడిబాట కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభం కానుంది. శనివారం అన్ని పాఠశాలల్లో బడిబాట కార్యక్రమ సన్నాహక సమావేశాలు జరిగాయి. సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేసిన ఈ సన్నాహక సమావేశాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. బడిబాట బడిబాట ప్రణాళికను వారికి సంబంధిత ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ నెల 3 నుంచి ప్రారంభమై 19న ముగియనున్నది. సోమవారం నుంచి 15 రోజుల పాటు బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. యేటా ఎస్ఎంసీ కమిటీలు బడిబాట కార్యక్రమంలో పాల్గొనగా ఈ ఏడాది మాత్రం ఆదర్శ అమ్మ పాఠశాలల కమిటీ సభ్యులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆవాస ప్రాంతాల్లోని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులు, విద్యాపరంగా అందుతున్న సౌకర్యాలను వివరించనున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన అందిస్తున్నట్లు తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని నింపేందుకు

మిగతా 6వ పేజీలో..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.ఎ. జబ్బార్
జె.బి. బిల్డర్స్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
షేక్ ఇమ్రాన్
(తెలంగాణ ఇమ్రాన్)
తెలంగాణ ఉద్యమ కారులు, BRS పార్టీ సీనియర్ నాయకులు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
"MORE THAN A DECADE OF EXCELLENCE IN PRIMARY & PRE SCHOOL EDUCATION"
SUNSHINE Play School
SINCE : 2013
ADMISSIONS ARE OPEN
SUNSHINE PLAY SCHOOL
Nursery to V Class
100% PROGRESS
CBSE CURRICULUM
LIMITED STRENGTH
ACTIVITIES & CELEBRATIONS
"Scan QR code for school Website"
BHAVANI NAGAR HANUMAKONDA
0870-3563826
7416565757
www.sunshineplayschools.com
sunshinewgl

GMR
జీఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
25/1, స్కిప్ హౌస్, మ్యూజియం రోడ్, బెంగుళూరు 560 025.
CIN U45201KA2009PTC050109
కన్సెషనర్ యొక్క ప్రమోటర్స్: జీఎమ్ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్.

పంతంగి టోల్ ప్లాజా (కి.మీ 60 + 650), కొర్లపహాడ్ టోల్ ప్లాజా (కి.మీ 118 + 250) మరియు చిల్లకల్లు టోల్ ప్లాజా (కి.మీ 205 + 025) ల వద్ద తేది 3 జూన్ 2024 నుండి అమలు చేయబడనున్న టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన బహిరంగ ప్రకటన.

1. ప్రజానీకానికి అందరికీ ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన NHAI అనుమతి లెటరు తేది 26.03.2024 ప్రకారం, జాతీయ రహదారి నెం. 9 (కొత్త నెం. 65) యొక్క హైదరాబాద్ విజయవాడ సెక్షన్ కి.మీ 40.00 నుండి కి.మీ 221.500 నకు సంబంధించి, తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి జిల్లా పరిధి లోని పంతంగి టోల్ ప్లాజా (Chainage: km 60 + 650), నల్గొండ జిల్లా పరిధిలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా (Chainage:km 118 + 250) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని చిల్లకల్లు టోల్ ప్లాజా (Chainage:km 205 + 025) ల వద్ద వినియోగదారుని ఫీజు యొక్క వార్షిక సవరణ దిగువ తెలిపిన విధంగా తేది 3 జూన్ 2024 నుండి వర్తించును.

(Amount in Rs.)

వాహనం రకం	(60 + 650 కి.మీ) గ్రామం - పంతంగి			(118 + 250 కి.మీ) గ్రామం - కొర్లపహాడ్			(205 + 025 కి.మీ) గ్రామం - చిల్లకల్లు		
	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)
కార్, జీపు, వ్యాన్ లేదా లైట్ మోటారు వాహనం	95	145	3200	130	195	4335	110	160	3610
లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం లేదా మిని బస్	150	230	5055	205	310	6880	170	255	5700
బస్ లేదా ట్రక్ (2 యాక్సిల్)	315	470	10455	430	640	14265	355	530	11785
హెచ్‌సిఎమ్/ఇఎమ్‌వి లేదా మల్టి యాక్సిల్ వాహనం (ఎమ్ఎవి) (3 నుండి 6 యాక్సిల్)	485	725	16155	665	995	22120	545	820	18215
పెద్ద వాహనాలు (7 లేదా మరిన్ని యాక్సిల్స్)	605	910	20225	825	1240	27525	685	1025	22810

టోల్ ప్లాజాకు 20 కి.మీ సరిహద్దు పరిధిలో నివసిస్తున్న మరియు నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక కారు/జీపు/వాన్ వాహనాలకు 2024-25 సం॥ నకు గాను రూ. 340/- నెలసరి పాస్ వర్తిస్తుంది.

2. పైన పేర్కొనబడిన రేట్లు
   i) పంతంగి టోల్ ప్లాజా వద్ద 45.45 కి.మీ రహదారి పొడవు మరియు 51.60 కోట్ల ఖర్చుతో నిర్మించిన 4 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 49.45 కి.మీ పొడవునకు వర్తించబడును.
   ii) కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద 67.130 కి.మీ రహదారి పొడవు మరియు 60.00 కోట్ల ఖర్చుతో నిర్మించిన 5.15 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 72.280 కి.మీ పొడవునకు వర్తించబడును.
   iii) చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 50.780 కి.మీ రహదారి పొడవు మరియు 62.22 కోట్ల ఖర్చుతో నిర్మించిన 9 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 59.780 కి.మీ పొడవునకు వర్తించబడును.
3. పైన పేర్కొన్న టోల్ ప్లాజాల వద్ద దిగువ తెలిపిన రాయితీలు వర్తింపబడును.
   i) తిరుగు ప్రయాణానికి సంబంధించి టికెట్ కొనుగోలు చేసిన సమయం నుండి 24 గంటల సమయం వరకు అన్ని రకాల వాహనాలకు రుసుములో 25% మిన హాయింపు వర్తించును.
   ii) నెలసరి పాస్ తీసుకున్న వాహన దారులు పాస్ ధర చెల్లించిన దగ్గర నుండి ఒక్క నెలలో 50 లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ట్రిప్పులు వాడుకునే అన్ని రకాల వాహనాలకు రుసుములో 33% మిన హాయింపు వర్తించును.
   iii) టోల్ ప్లాజా కు 20 కి.మీ పరిధిలో నివసిస్తూ నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక వాహనాలకు ఒక్క కాలెండరు నెలకు నెలసరి పాస్ రేటు రూ. 340/-
4. టోల్ రుసుము మిన హాయింపు ఇచ్చిన వాహనాల యొక్క లిస్టు తేది: 06.06.2012 న ఫీ నోటిఫికేషన్‌లో ఇవ్వబడింది.
5. పరిమితికి మించి బరువు కలిగిన వాహనాలపై పది రెట్లు అదనపు ఫీజు వర్తించును మరియు అదనపు బరువు ను తీసివేసిన తరువాతే రహదారిపై సదరు వాహనమును అనుమతించబడును.
6. తేది: 09.10.2009 నాటి కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం కన్సెషన్ పీరియడ్ 2035 సం. వరకు కొనసాగబడును. కన్సెషన్ అగ్రిమెంట్ కాల పరిమితి పూర్తి అయిన పిమ్మట టోల్ ఫీజు 40% కు తగ్గించబడును.
7. తేది:06.06.2012 న గెజెట్‌లో ప్రచురించబడిన ఫీ నోటిఫికేషన్, తేది 26.03.2024 న NHAI చే అనుమతి పొందిన టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణ రేట్లకు సంబంధించిన లెటరు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క ఇతర నిబంధనలకు http://nhtis.org ను చూడగలరు.
8. ఏదైనా సమాచారం/ఫిర్యాదులు/సలహాల నిమిత్తం ఈ దిగువ తెలిపిన పేరు మరియు చిరునామాలో సంప్రదించగలరు:

	కన్సెషనర్	ఇండిపెండెంట్ ఇంజనీర్	NHAI యొక్క PIU
ప్రతినిధి పేరు	శ్రీ. కెవియస్‌యస్ శ్రీకాంత్	శ్రీ. వి.ఎస్.ఎస్. సాయికుమార్ సీతంశెట్టి	శ్రీ. పి. నాగేశ్వర రావు
చిరునామా	మేస్సర్స్. జీఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రై. లి. టోల్ ప్లాజా - 2, కి.మీ 118+250, కొర్లాపహాడ్ గ్రామం కేతెపల్లి మండలం నల్గొండ జిల్లా తెలంగాణ - 508 211.	మేస్సర్స్. ఆర్వీ అసోసియేట్స్ ఇం.నం. 1-2-270-103/B/7, 1వ అంతస్తు, కృష్ణానగర్ కాలనీ, రోడ్ నం. 03, సూర్యాపేట్, తెలంగాణా - 508213.	నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవే) ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, 25ఎ అండ్ 28ఎ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ), కాలేజ్ పార్క్ క్యాంపస్ రోడ్ నం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034, తెలంగాణ.
మొబైల్ నెం:	+ 91-7318082840	+ 91-8121003908	+91-9437037066

a) గెజెట్ల నెం.జి ఎస్ ఆర్ (298E): ఫాస్టాగ్ లేని మరియు చెల్లుబాటు కానీ వాహనములు ఫాస్టాగ్ లైన్ లోకి ప్రవేశించిన ఎడల, ఆ వాహన వర్గానికి చెల్లుబాటు అయ్యే రెండింతల రుసుము చెల్లించవలెను. ఫీ రూల్ 4 యొక్క ఫీ సబ్ రూల్ (2) ప్రకారము.
b) NHAI/12013/CO/2019-20/147464: భారతదేశం మొత్తంలో టోల్ చెల్లింపుల కోసం ఫాస్టాగ్ మరింత చొచ్చుకుపోవడం మరియు విస్తృతంగా ఉపయోగించడాన్ని ప్రారంభించడానికి, ఇటర్న్ ఛార్జీల తగ్గింపు వంటి టోల్ ప్లాజాపై వర్తించే అన్ని రాయితీలు/ తగ్గింపు, స్థానిక మినహాయింపు ఫాస్టాగ్ ద్వారా మాత్రమే చెల్లించే టోల్ చెల్లింపులకు పరిమితం చేయబడుతుంది.

GMR GROUP - HVE / 9-I / PREM ASSOCIATES - TEL

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.00,6.00,9.00	11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
11.45,2.45,6.45,9.45	11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున 70ఎ/సి - కూకట్‌పల్లి	శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి
11.15,2.30,6.15,9.30	11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,1.35,3.10,5.50,8.25,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,1.10,4.15,7.15,7.30,10.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20,1.25,4.30,7.35,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.15,4.20,7.25,10.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.20,1.25,4.30,7.35,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,4.40,7.35,10.55
శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,1.50,8.00,11.00
సినిమాస్ - బాలానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
సినిమాస్ - చందానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జగదాంబ - ఘట్‌కేసర్ | కుమార్ 70 - కాచిగూడ | రామకృష్ణ 70 - అబిడ్స్ | ఆరాధన 70 - తార్నాక | రంగ 70 - జీడిమెట్ల | సాయిపూజ 70 - సూరారం
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ | మహేశ్వరి 70 - మహేశ్వరం

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట, ఫోరం మాల్ - కూకట్‌పల్లి, ఆర్.కె. - బంజారాహిల్స్, ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్, గలేరియా - పంజాగుట్ట, ఐకాన్ - హైటెక్‌సిటీ, పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్, పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్, ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి, అత్రియమ్ - గచ్చిబౌలి, ఎస్ఐ నోము - మల్లాపూర్, మంజీరామాల్ - కూకట్‌పల్లి, సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి, మంత్రామాల్ - అత్తాపూర్, సుధా - శాలిబండ, డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్, బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్, ఎం.పి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనగూడ, నెక్లెస్ సత్య - కవాడిగూడ, అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్, ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్, ఎ.ఎం.బి. - గచ్చిబౌలి, ఏషియన్ సత్యం - అమీర్‌పేట్, ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం, సినీ ప్లానెట్ - కొంపల్లి, ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్, ఏషియన్ రాధిక - కాప్రా, ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్, ఎంజెలర్ సినీస్క్వేర్ - నారపల్లి, శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్, సినిమాస్ - బాలానగర్, సినిమాస్ - చందానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి, మూవీటైమ్ - అమీర్‌పేట, ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి, టివోలి - సికింద్రాబాద్, విజయలక్ష్మి - ఎల్.బి.నగర్, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, షా షహెన్‌షా - చింతల్, మూవీమ్యాక్స్ - మౌలాలి, జె.పి.సినిమాస్ - చందానగర్, అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
MYTHRI MOVIE DISTRIBUTORS LLP


SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ - ఘట్‌కేసర్ | కుమార్ ఎ/సి - కాచిగూడ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | స్వప్న 35ఎంఎం - కాటెదాన్
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | సాయిపూజ 70 - సూరారం
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | ఆరాధన 70ఎంఎం - తార్నాక | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ | సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ | మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్	ఆరాధన 70ఎంఎం - తార్నాక	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
11.15,2.15,6.15,9.15	11.00,2.00,6.00,9.00	11.40am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.55pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.10pm
PVR గలేరియా - పంజాగుట్ట 8.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.05pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.15pm
PVR ఎస్ఐ నోము - మల్లాపూర్ 10.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.50pm
అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm
మంత్రామాల్ - అత్తాపూర్ 2.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,10.40
ఎంజెలర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
సినిమాస్ - బాలానగర్ 10.50pm
సినిమాస్ - చందానగర్ 10.50pm
సినీటౌన్ - మియాపూర్ 5.10pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.10pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,4.45
SREE SREENIVASA SCREENS RELEASE

ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు తగ్గాయి..

హనుమకొండ టౌన్, జూన్1: ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు గతం కన్నా చాలా తగ్గాయని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం పడకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఎన్పీడీసీఎల్ వ్యాప్తంగా ఉన్న 2,804 ట్రాన్స్‌ఫార్మర్లను డిసెంబర్ 2023 నుంచి మే 2024 వరకు 3,335 వరకు పెంచి అదనంగా 531 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. వినియోగం ఎక్కువగా ఉన్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తెలుసుకునేందుకు టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని, తద్వారా ట్రాన్స్‌ఫార్మర్ల లోడ్ తగ్గిందన్నారు. 25 శాతం ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు, 23 శాతం పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు తగ్గాయన్నారు. ఫలితంగా వినియోగదారులకు అంతరాయాలు కనిష్టస్థాయికి తీసుకురాగలిగామన్నారు. తద్వారా ఎన్పీడీసీఎల్ పరిధిలో మార్చి 8న 15,623 మెగావాట్ల విద్యుత్ వినియోగం రికార్డు నమోదైందన్నారు. వైఫల్యాలు తగ్గడం వల్ల విద్యుత్ డిమాండ్ తారాస్థాయికి చేరిందన్నారు.

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి (Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound)	కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
11.30,2.45,6.30,9.45	11.00,2.00,6.00,9.00	2.30,9.30
టివోలి - సికింద్రాబాద్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	తాళ్ళూరి - ఇసిఐఎల్
2.00,10.00	4.20,7.30	11.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.40,3.55,8.30,10.50
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.30,1.15,7.15,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40,7.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.25,7.40,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.00,8.05
PVR గలేరియా - పంజాగుట్ట 2.00,10.50
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.40,10.40
మంత్రామాల్ - అత్తాపూర్ 4.50,10.35
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.55,10.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.35,4.25,7.45
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25,10.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,7.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30
ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm

కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డాకే..
తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు ఉంది

- గడచిన దశాబ్దం.. ఓ విషాదం: హరగోపాల్
- గత సర్కారు సాగును పట్టించుకోలేదు: కోదండరాం

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు అనిపిస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. రాష్ట్రంలో గత దశాబ్దం ఒక విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఎస్ఏయూ) తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం(టాసా), వర్సిటీ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరగోపాల్ మాట్లాడారు. ఈ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ కార్యదర్శులకు విశ్వవిద్యాలయాల బాధ్యతలను అప్పగిస్తే వారేం చేయగలుగుతారని ప్రశ్నించారు. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. తెలంగాణకు విత్తన భాండాగారం అనే పేరున్నప్పటికీ సన్న, చిన్న కారు రైతులకు మేలు చేసేలా గత ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్యలు, సంప్రదింపులకు తలుపులు తెరవడం హర్షణీయమని అన్నారు.

ఆ పట్టణాల పేర్లు కూడా మార్చాలి

- బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వ లోగోను మార్చిన రేవంత్ సర్కార్ అవే ఆనవాళ్లతో కొనసాగుతున్న కొన్ని పట్టణాలు, జిల్లాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పేరును ఎదులాపురంగా, నిజామాబాద్‌ను ఇందూరుగా, జహీరాబాద్‌ను పెద్దెక్కిలిగా, కరీంనగర్‌ను ఎలగందలగా, సికింద్రాబాద్‌ను లష్కర్ లేదా ఉల్వాలుగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా, మహబూబాబాద్ పేరును మానుకోటగా మార్చి తెలంగాణ సంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, వారి తల్లి, తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ. 25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నాగేంద్రరావు పదవీ కాలాన్ని పొడిగించొద్దు

- నల్ల బ్యాడ్జీలతో నీటి పారుదల ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, క్వాలిటీ కంట్రోల్) బి.నాగేంద్రరావు పదవీ కాలాన్ని ఆర్నెళ్ల పాటు పొడిగిస్తూ వెలువరించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. శనివారం వీరంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన వారిని సలహాదారులుగా, ఓఎస్డీలుగా నియమించుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని.. కేడర్ పోస్టుల్లో నియమించడం వల్ల సర్వీసులో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, పదోన్నతుల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఉద్యోగులు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎంవో ఈ మెయిల్‌కు వినతి పత్రాలను పంపించారు. ఈ నెల 7 నుంచి ఈఎన్‌సీ సర్వీసు పొడిగింపుపై నిరసనలు ముమ్మరం చేయాలని సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు పదవీ విరమణ చేసిన వారి సర్వీసును పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, చక్రధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌లు సీఎంకు వినతి పత్రం అందించారు.

ఏసీబీ దర్యాప్తు.. మరింత లోతుగా!

గొర్రెల డబ్బులు పంచుకున్నది అధికారులు, ప్రైవేటు వ్యక్తులేనా? రాజకీయ నేతల ప్రమేయం ఉందా?

- 700కోట్ల అక్రమాలపై త్వరలో నివేదిక
- రాంచందర్, కల్యాణ్ కస్టడీకి కోర్టులో పిటిషన్ వేయాలని ఏసీబీ యోచన

హైదరాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అక్రమాలు జరిగిన విషయం వెలుగులోకి వస్తుండడంతో.. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) భావిస్తోంది. సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేసిన ఈ పథకంలో ప్రాథమిక దర్యాప్తులోనే రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని యోచిస్తోంది. ఈ మేరకు ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు, ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉంది అనే వివరాలతో ప్రభుత్వానికి త్వరలో ప్రాథమిక నివేదిక అందజేసి.. తదుపరి దర్యాప్తునకు అనుమతి కోరనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి వేలాది మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే గొర్రెల పంపిణీకి సంబంధించిన బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయంటూ ఆంధ్రప్రదేశ్ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు తొలుత కేసు నమోదు చేశారు. ఆ తరువాత ప్రభుత్వ ఆదేశం మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. అయితే రూ.2.10 కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేపట్టగా.. ఏకంగా రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలింది. ప్రైవేటు వ్యక్తులు, దళారులు, ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టుతో మొదలై మాజీ మంత్రి ఓఎస్డీ, టీఎస్ఎల్‌డీఏ సీఈవోను అరెస్టు చేసేదాకా వెళ్లింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 12 మంది అరెస్ట్ కాగా.. శుక్రవారం అరెస్టయిన తెలంగాణ స్టేట్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో సబావత్ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాజీ ఓఎస్డీ జి.కల్యాణ్‌కుమార్‌లు కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. వీరిని ప్రశ్నిస్తే మరిన్ని అక్రమాలు, మరికొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. పరిమిత అధికారం ఉన్న రాంచందర్, కల్యాణ్‌లే ఇదంతా చేశారా? లేక వారి వెనక ఎవరైనా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? అనే కోణంలో విచారించాలని యోచిస్తున్నారు. ఇందుకోసం.. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిద్దరిని కోర్టు అనుమతితో తమ కస్టడీకి తీసుకునేందుకు ఏసీబీ ప్రత్యేక కోర్టులో వచ్చేవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యక్తుల్లో మొహిదొద్దీన్, ఆయన కుమారుడిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై కూడా ఆరా తీయనున్నట్లు సమాచారం.



కేసుల వివరాల సేకరణ..

గత ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీపై అప్పట్లో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఒక్కో యూనిట్‌లో నిర్దేశించిన జీవాల కంటే తక్కువగా ఇవ్వడం, ఇచ్చిన వెంటనే ఫొటోలు తీసుకుని వెనక్కి తీసుకెళ్లడం, ఇలా అనేక అక్రమాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వీటిలో.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో 21 మందికి గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. వీరిలో 11 మందికి 2021 ఏప్రిల్ 10న ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్ల నుంచి 11 యూనిట్ల గొర్రెలు తీసుకొచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం ఏపీకి వెళ్లిన అధికారులతో అక్కడి దళారీ ఒకరు రీ- సైక్లింగ్‌కు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బావుపేట శివారులో గొర్రెలను దించి.. ఒక్కో యూనిట్‌కు రూ.72,500 చొప్పున లబ్ధిదారులకు చెల్లించి.. అధికారుల ధ్రువీకరణ అనంతరం తిరిగి అదే వాహనంలో గొర్రెలను ఏపీకి తీసుకెళ్తుండగా హసన్‌పర్తి పోలీసులు అడ్డుకొని కేసు నమోదు చేశారు. ఇక జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన గొల్ల కురుమలకు ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలు, గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల, వినుకొండ నుంచి గొర్రెలను తీసుకొచ్చి.. లబ్ధిదారులతో ఫొటోలు దిగి, ఒక్కొక్కరికి రూ.70 వేలు చేతిలో పెట్టి.. అదేరోజు సాయంత్రం గొర్రెలను తిరిగి తీసుకెళ్లారు.

మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసినా..

2021 జనవరి 21న జగిత్యాల జిల్లాలో సాక్షాత్తూ అప్పటి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేసిన యూనిట్లలో కూడా గోల్‌మాల్ జరిగింది. 21 గొర్రెలకు బదులుగా.. 13-16 గొర్రెలు మాత్రమే ఇచ్చి దోకా చేశారు. మొదటి విడతలో అప్పటి ప్రభుత్వం 3.50 లక్షల యూనిట్లు పంపిణీ చేయగా... అత్యధిక యూనిట్ల పంపిణీలో ఇదే తరహాలో దందా జరిగింది. ఈ గొర్రెల దందాలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, బ్రోకర్లు... భాగస్వాములైనట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని గొల్ల కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి.. యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో అగ్రిమెంటు చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా... చిన్న పిల్లలు, నాణ్యతలేని గొర్రెలు, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ- సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని ప్రొక్యూర్మెంట్ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పుడు జరిగిన అక్రమాలన్నింటిపైనా ఇప్పుడు ఏసీబీ అధికారులు పూర్తి ఆధారాలతో దర్యాప్తు జరుపుతున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు..

రూ.వందల కోట్ల అక్రమాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాంచందర్‌ను ఆయన కార్యాలయంలో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన సమయంలో హైడ్రామా చోటు చేసుకుంది. శుక్రవారం తన కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులకు సహకరించేందుకు రాంచందర్ నిరాకరించారు. చివరికి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏసీబీ అధికారుల వెంట బయలుదేరారు. అయితే అదే సమయంలో కొందరు సిబ్బంది రాంచందర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ ఏసీబీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నారు. అత్యంత కీలకమైన కేసు కావడంతో ఎక్కడ, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా, ప్రతిదీ పక్కాగా, చట్టప్రకారం ముందుకెళ్లాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నందున.. ఈ తరహా ఇబ్బందులకు ఆస్కారం లేకుండా కూడా ఈ ఫిర్యాదు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

మమ్మల్నెందుకు పిలవలేదు!

- సీఎం రేవంత్‌కు బండి సంజయ్ ప్రశ్న
- ట్యాంపింగ్ వివాదంపై సీబీఐ విచారణ కోరాలంటూ సీఎంకు లేఖ



న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల కోసం కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీజేపీ నేతలను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు పూర్తిస్థాయిలో మద్దతునిచ్చిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ఢిల్లీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. బిల్లు ఆమోదం పొందే సమయంలో కేసీఆర్ సభలో లేరని, బిల్లుకు ఓటు కూడా వేయలేదని అన్నారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలను ఆపేందుకు బీజేపీ నేత సుష్మా స్వరాజ్ కృషి చేశారని సంజయ్ చెప్పారు. ఆనాటి ఆత్మహత్యలకు సోనియా, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. గతంలో రేవంత్ కూడా సోనియాను బలిదేవత అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఉత్సాహం చూపిన రేవంత్ బీజేపీ నేతలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనానికి కేసీఆర్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రత నేపథ్యంలో దానిపై సీబీఐ విచారణ కోరాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసుతో తెలంగాణ ప్రతిష్ఠ మసకబారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోకి సీబీఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సంజయ్ శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ పెద్దలు అధికార పార్టీ సహా ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను మంట కలిపారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ ప్రాత ఉందని వెలుగు చూసినా కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

పోలింగ్ సరళిపై బీజేపీ నేతల సమీక్ష

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ముఖ్యనేతలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ఇంచార్జి అభయ్ పాటిల్, సంస్థాగత రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఎన్.రాంచందర్‌రావుతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జులు, ఎంపీ అభ్యర్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిపై సమీక్షించారు. అభ్యర్థుల అభిప్రాయాలను, ప్రచారం సందర్భంగా పార్టీ శ్రేణుల పనితీరును అభయ్‌పాటిల్ అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను జాతీయ నాయకత్వానికి నేడో, రేపో అందించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.



WANTED
★ తత్వల్యం ఎంటర్‌ప్రైజెస్ : ప్యాకింగ్ చేసిన కిరాణా వస్తువులు తిరిగి అమ్మడానికి 45 సం॥ల లోపు ఎంప్లాయిస్ కావలెను. 15000/- జీతం. బైక్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. సం.ప్ర॥ 8985023543, 9182782080
AJW-177850

WANTED TEACHERS
★ For Pre-Preprimary and primary Classes. Subjects : English, Science, Social, Maths. Salary : 12 Months. AVR ROYAL OAKS SCHOOL, Mogilicherla, Warangal. Cont : 9493562928
AJW-5887

WANTED TEACHERS
★ Wanted Teachers VI to X All Subjects (E/m) at Palakurthi, Send your Bio-Data by Whatsapp No. Cell : 9949033066
AJW 0393

WANTED TEACHERS
★ Wanted Teachers to teach English for 7th to 10th Classes & For 1st to 6th Classes All subjects. Well Experience & English fluency must. Ratnam high School, Rangashaipet, Wgl. Cell : 9441412898
AJW-188212

WANTED
★ వరంగల్‌లో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ రంగంలో అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన కమీషన్ ఇవ్వబడును. సం.ప్ర॥ 9281131001
AJW-3886

WANTED
★ హాస్పిటల్‌లో డే/నైట్ పనిచేయుటకు రిసెప్షనిస్ట్, ఫార్మసిస్ట్ మరియు సిస్టర్స్ కావలెను. కాకాజి కాలనీ, హనుమకొండ. సెల్ : 9989510003
AJW-188114

WANTED
★ M.Sc మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ, ఫామ్-డి, బి.ఫి.ఓ., జి.ఎన్.ఎమ్., B.Sc నర్సింగ్, కంప్యూటర్ ఆపరేటర్, రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర॥ 9177631014
AJW-188113

WANTED
★ HNK శ్రీదేవి హాస్పిటల్‌లో పనిచేయుటకు లేడీ ఫార్మసిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఆయాలు కావలెను. # M.S. రెడ్డి కాంప్లెక్స్ వెనుక, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 8985985588
AJW-3889

WANTED
★ Wanted Male/Female Data Entry Operator for Indepth Screening Solutions, # beside Maa Vanta Gadhi Hotel, Kothawada, Auto Nagar, WGL. Cell : 7799449912 (Sunil Kumar)
AJW-8961

WANTED TEACHERS
★ Wanted Qualified and Experienced Teachers having Excellent Communication Skills for all Subjects. Pre Primary, Primary and Upper Primary, Salary : 10,000 to 15,000/-, High Shcool Salary : 15,000/- to 20,000/-. Cont : Shantiniketan High School, near Durgeshwara Swamy Temple, Warangal. Cell : 7995850051
AJW-17072

WANTED TEACHERS
★ Preprimary : Female Teachers, Primary : Hindi, Maths, High School : Telugu, Hindi, Physical Science, Social, Female Warden, PET (Unmarried). New Vision High School, Laknepally, NSPT. 9550633624, 9849464761
AJW-159695

WANTED LADY TEACHERS
★ Wanted Lady Teachers Pre-Primary (3), I to VII all Subjects, Receptionist cum Computer Operator, Spoken English Teacher, English Fluency is must. Cont : Lovely Dolls H.S., Kapuwada, HNK. Cell : 8501951584
AJW-14244

WANTED
★ శ్రీ సూర్య డిజిటల్ స్టూడియో హన్మకొండ చౌరస్తాలో అనుభవం గల స్త్రీలు కాని, పురుషులు కాని ఫోటో వెడ్డింగ్ ఆల్బమ్ వర్క్ వచ్చినవారు కావలెను. సంప్ర॥ 9399340444
AJW-5961

WANTED
★ To Teach Pre-Primary, Science and Hindi for 1st to 7th, Bio and Physical Science, Maths, English for 7th to 10th. Cont : Masster High School, Fort Warangal (East). Cell : 9347903778, 8790720106
AJW-177546

WANTED FEMALE TELECALLERS
★ Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers. Vacancies-40, Sal. + Inc. etc.,. Job Location : HNK. Cont : +91 8886188690
AJW-7100

WANTED
★ Wanted Receptionist for JP Constructions, Indhira Nagar, Vaddepalli, Hanumakonda. Cont : 9949033066
AJW-0395

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 - 14,000/-. 8 గం॥, 12 గం॥ డ్యూటీలు కలవు. సంప్ర॥ 8688072125
AJW-188118

WANTED
★ హన్మకొండ భీమారంలోని సక్సెస్ నవోదయ కోచింగ్ సెంటర్‌లో పనిచేయుటకు టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు లేడీ వార్డెన్స్, లేడీ వంట మనుషులు కావలెను. సంప్ర॥ 9963203554
AJW-188117

WANTED TEACHERS
★ To Teach High School - Physics, Social, Upper Primary - Hindi, Social, Science, Computer & DTP Operator-1, PET-1. Cont : Karunya Jyothi High School, NBL. 8074991901, 9000750715
AJW-159696

WANTED
★ Wanted 1st to 7th Hindi, English, Maths, EVS, Science, Social and IIT Teachers are Required. Cont : SPACE High School, Jawahar Colony, Gopalpur, HNK. Cell : 9700999786
AJW-188214

3+2 స్కీం కలదు

PLOT FOR SALE
★ ఉనికిచర్ల, దేవన్నపేటలో గల శుభనంది ఫేస్-2లో ప్లాట్ నెం. 35, (East Face) Kuda Layout Plot అమ్మకానికి కలదు. East : 40 Ft. రోడ్, 316 చ॥గ॥. సంప్ర॥ 9848422235, 8790034848
AJW-188208

PLOT FOR SALE
★ HNK SR College, Battupally, KZP-WGL Bye pass Road లో 36x50 or 72x50 Size లో 200 or 400 Sq.Yards LRS కలిగిన Registred Plot for Sale. Cont : 7702571880
AJW-188035

FLATS FOR SALE
★ హన్మకొండ గోపాల్‌పూర్‌లోని అరుణోదయ కాలనీ రోడ్ నెం.3లో విధాత్రి విజయలక్ష్మి రెసిడెన్సీలో 1st Floorలో 2BHK Flat No.103 మరియు 4th Floorలో 2BHK Flat No.403 Deluxe flats అమ్మబడును. Cont : 9502265167, 9059127752
AJW-188044

PLOTS FOR SALE
★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near Gorrekunta, Potharajpally, Warangal. Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188099

PLOTS FOR SALE
★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near KITS College, Erragattu Gutta, Ambala Road. Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188100

PLOT FOR SALE
D.P.S. Campass
267 Sq. Yards విల్లా
N/E Cornor మరియు
300 Sq. Yards Opent Plot
Opp. విల్లాస్ D.P.S &
900 Sq. Yards D.P.S.
Main Road
(North East Cornor)
మరియు 1.32 గుంటలు
near రాంపూర్ రింగ్ రోడ్‌లో
గల ప్లాట్ అమ్మబడును.
Contact :
9347201646

ఇల్లు అమ్మబడును
★ తొర్రూరు పట్టణంలో మెయిన్ రోడ్‌కు 108 చ॥గ॥లలో 3 అంతస్తుల ఇల్లు అమ్మబడును. సం.ప్ర.॥ 9949575150
AJW-188201

FLAT FOR SALE
★ వరంగల్ - శివనగర్ రాముల వారి గుడి వెనకాల, అరెల్లి అపార్ట్‌మెంట్‌లో 2వ ఫ్లోర్ 2 BHK, 1250 Sft., ఈస్ట్ ఫేస్ ఫ్లాట్ నెం. 203 అమ్మకానికి కలదు. సంప్ర॥ 9393223360
AJW-0390

PLOT FOR SALE
★ HNK యాదవనగర్ పెట్రోల్ పంప్ దగ్గర, రెడ్డిపురం రోడ్ విజయలక్ష్మి కాలనీ, రోడ్ నెం.2లో 266 Sq yards East facing ప్లాట్ అమ్మబడును. Ready to Construction. Cont : 9849077814
AJW-188116

DUPLEX HOUSE FOR SALE
★ హన్మకొండ శ్రీనగర్ కాలనీలో 208 చ॥ గ॥ North Facing Duplex House అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 8106542095
AJW-188115

HOUSE FOR SALE
★ హన్మకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని కాపువాడలో 83 గజాల G+2 ఇల్లు అమ్మబడును. సంప్ర॥ 9440170984
AJW-188116

PLOT FOR SALE
★ HNK చౌరస్తా నుండి 2 కి.మీ. దూరంలో రెడ్డిపురం రోడ్డు మైత్రినగర్‌లో N/F 413 చ॥గ॥ ప్లాట్ (227+215) గా కూడా 2 బిట్స్ అమ్మబడును. బ్రోకర్స్ కాదు. సంప్ర॥ 9100373635, 9502060094
AJW-188116

HOUSE FOR SALE
★ హన్మకొండ హంటర్ రోడ్‌లోని టెంపెల్ ట్రీ విల్లాస్ దగ్గర G+3 2100 Sft., 3 BHK బిల్డింగ్ ఫ్లోర్ వైజ్‌గా అమ్మబడును. సంప్ర॥ 9346402588
AJW-188116

HOUSE FOR SALE
★ హన్మకొండ, చౌరస్తా దగ్గర కుమార్‌పల్లిలో 365 గజాలలో G+2 బిల్డింగ్, 2 BHK & 84 గజాలలో 3 రూంల బిల్డింగ్ & రెడ్డి కాలనీలో శ్రీరంగ హాస్పిటల్ దగ్గరలో 146, 167, 261 చదరపుగజాల రోడ్డుకి ప్లాట్ అమ్మకానికి కలవు. సంప్ర॥ 7396946530
AJW-188090

PLOT FOR SALE
★ వడ్డెపల్లి పెట్రోల్‌బంక్ సర్వీస్ రోడ్ నుండి కొమటిపల్లి రైల్వే గేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్ అనుకొని కుడివైపున 30 ఫీట్ల రోడ్డు కలదు. తూర్పు ఫేస్ గల ప్లాట్ 200 గజాలు. (Full LRS కట్టిన ప్లాటు). సంప్ర॥ 9182602568
AJW-14244

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ఆత్మీయ రిహాబ్ సెంటర్
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గంటల సేవలు అందించబడును. సంప్ర : 6381476205, 9440325526
AJM-11661

శ్రీశైలి బ్యూటీపార్లర్
★ మా పార్లర్‌లో సెంట్రల్ గవర్నమెంట్ సర్టిఫికేట్‌లో బ్యూటీషియన్ కోర్సు ఫ్రీగా నేర్పించబడును. చౌరస్తా హన్మకొండ. సంప్ర॥ 9989060668
AJW-188213

FURNITURE FOR SALE
★ New Teek Wood Furniture Sale, Bed, Dressing Table, SofaSet, Dinning Table, Dewan Balla, Showcase. Address : Mandi Bazar, Warangal. Cell : 9963347305
AJW-188154

LEASE / RENT
★ HNK ప్రశాంత్‌నగర్ Near కాకతీయ 100 ఫీట్ల రోడ్ దగ్గర 40 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని ఉన్న కమర్షియల్ బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ Size (35x48) 1700 sft గలది. బ్యాంక్స్, ఆఫీసెస్, హాస్పిటల్స్, కిరాయికి ఇవ్వబడును. Cont : 7680022949
AJW-188048

COMMERCIAL SPACE FOR RENT
★ 2250 Sft Fully Furnished Office space for rent, 2nd Floor, 20 Rs/Sft NGOs Colony Main Road, Near Sumangali Function Hall. Contact : + 91-9849155229/9502299500
AJW-721

EDUCATION
★ ఓపెన్ 10th, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, అక్టోబర్ పరీక్షలతో 100% పాస్ గ్యారంటీతో పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫైన్‌తో లాస్ట్ డేట్ 3/6/2024. ఫోన్ : 8019383310
AJH-002342

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, దట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిపిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

తిరగబడ్డ పోరుగడ్డ

హనుమకొండ, మే 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తొలి ఉద్యమం నుంచే వరంగల్ ప్రజలు పోరాటంలో అగ్రభాగాన నిలిచారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటుతో ఇటు ఉద్యమాలు, అటు రాజకీయాలతో రెండు రకాలుగా తెలంగాణ పోరాటం బలపడింది. తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శనంలో ఉద్యమం ముందుకు సాగడంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ముందు వరుసలో నిలిచారు. ఉద్యమసందర్భంగా నిర్వహించిన పలు సదస్సుల, భారీ బహిరంగ సభలు, ర్యాలీల్లో వేలాదిగా పాల్గొన్నారు. జై తెలంగాణ అంటూ.. పిడికిలి బిగించి నినదించారు.

ఆ మూడు సభలు

ఓరుగల్లు కేంద్రంగా ప్రధానంగా మూడు సభలు తెలంగాణ ఉద్యమాన్ని కొత్త మలుపు తిప్పాయి. 2003 ఏప్రిల్ 27న వరంగల్ జైత్ర యాత్ర పేరిట నిర్వహించిన సభకు 17 లక్షల మంది హాజరయ్యారు. అదే సంవత్సరం డిసెంబర్ 5న జనగామలో ఓరుగల్లు వీర గర్జన పేరుతో మరో భారీ బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత 2007లో తెలంగాణ విశ్వరూప సభ భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సభకు పది లక్షల మందికి పైగా పాల్గొన్నారు. 2010 డిసెంబర్ 16న హనుమకొండలోని ప్రకాశ్‌రెడ్డి పేటలో మహాగర్జన పేరుతో నిర్వహించిన ఘర్జన సభకు 25 లక్షల మంది హాజరయ్యారు. ఈ సభ గిన్నిస్‌బుక్ రికార్డులకెక్కింది. తెలంగాణ ఉద్యమాన్ని సరికొత్త మలుపు తిప్పిన కేసీఆర్ దీక్ష అరెస్టు ఘట్టంలోనూ వరంగల్ జిల్లా ప్రజలు కీలక భూమిక పోషించారు. కేసీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లతో ఉమ్మడి జిల్లా అట్టుడికింది. కేసీఆర్ ఆమరణ దీక్ష జరిగినకాలంలో జిల్లా వివిధ చోట్ల ఉద్యమ ఉద్వేగంతో ఏడుగురు ఆత్మబలిదానాలు చేసుకున్నారు.

ఉద్యమంలో కేయూ

తెలంగాణ ఉద్యమంలో కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు క్రియాశీల పాత్రను పోషించారు. 2010 ఫిబ్రవరి 7న కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు పొలికేక పేరుతో పెద్ద బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాలయాల నుంచి లక్ష మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సభకు అఖిల భారత ఆర్య సమాజ్ అధ్యక్షుడు స్వామి అగ్నివేశ్, కె.జయశంకర్, ప్రొఫెసర్ కోదండరామ్ హాజరయ్యారు. హనుమకొండ కేంద్రంగా సాగిన అనేక ఉద్యమాల్లో వివిధ విద్యార్థి సంఘాలు ముందు నిలిచాయి. 14 విద్యార్థి సంఘాలు సంఘటితంగా ఈ సదస్సును భారీ ఎత్తున నిర్వహించాయి. రాయిని గూడెంలో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సభలో జై తెలంగాణ అంటూ నినదించడం ద్వారా విద్యార్థులు తమ ఉద్యమ కాంక్షను ఎలుగెత్తిచాటారు. రాళ్లు రువ్వి నిరసన తెలిపారు.

జేఏసీ కీలక భూమిక

తెలంగాణ విషయంలో రాజకీయ పక్షాలు దోబూచులాడుతుండడంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి 2009 డిసెంబర్ 24న తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు కావడంలో వరంగల్ జిల్లాకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులే కీలక పాత్ర పోషించారు. ఆటపాట, వంటావార్పు తదితర అనేక రూపాల్లో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రతీ పల్లె, ప్రతీ పట్టణం పోరుబాట పట్టింది. బతుకమ్మ ఆటలతో ఊగిపోయింది.

వంటవార్పు, ధూం ధాంలు..

తెలంగాణ ఉద్యమంలో ప్రజలు తమ సంఘటిత శక్తిని చాటడానికి చేపట్టిన అనేక ఆందోళన రూపాల్లో వంటా వార్పు ఒకటి. ప్రజలంతా రోడ్లమీదికి వచ్చి ప్రధాన రోడ్లు, జంక్షన్లలో రోడ్లపైనే వంటలు చేశారు. అక్కడే కూర్చొని బంతి భోజనం చేశారు. వంటావార్పు కార్యక్రమంలో మహిళలు రోడ్లపై బతుకమ్మలు ఆడారు. ప్రజలు కళాప్రదర్శనలు ఇచ్చారు. ఉద్యమ కాలంలో పౌరుషాగ్నిని రగిలించే ఆటపాటలతో నిర్వహించిన మరో ఆందోళన కళారూపం ధూం ధాం. ఉద్యమానికి ఎంతో ఊపునిచ్చిన ధూం ధాం నిర్వహణలోనూ ఉమ్మడి వరంగల్ ముందు భాగాన నిలిచింది. వరంగల్‌కు చెందిన అనేక మంది జానపద కళాకారులు, గాయకులు, కవులు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఉరికించారు.

బలిదానాలు

ఉద్యమమే ఊపిరిగా బతికిన ఉద్యమకారులెందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మబలిదానాలు చేశారు. పరుగెత్తుతున్న రైళ్లకు ఎదురెళ్లి జై తెలంగాణ అంటూ ఆత్మార్పణలకు పాల్పడ్డారు. ఒంటిపై కిరోసిన్ పోసుకొని తమను తాము ఆత్మాహుతి చేసుకున్నారు. 1969 ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 119 మంది బలైతే మలి ఉద్యమంలో 362 మంది ప్రాణత్యాగం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అప్పటి ఉమ్మడి పది జిల్లాల్లో మొత్తం 1,250 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే అందులో ఎక్కువమంది ఉమ్మడి వరంగల్ జిల్లావారే ఉన్నారు. ఎందరో వీరుల పోరాటం, మరెందరో అమర వీరుల ఆత్మబలిదానాల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది.

మానుకోట ఘటన

మానుకోట ఘటన తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పింది. 2010 మే 28న సమైక్య నినాదంతో ఓదార్పు యాత్రకు వైఎస్ జగన్‌ను బయలు దేరారు. పార్లమెంటులో సమైక్య ప్లకార్డులు ప్రదర్శించిన జగన్ తెలంగాణలో కాలుమోపవద్దని, అందులో ఓరుగల్లు గడ్డపై అడుగు పెట్టనివ్వమని రాజకీయ జేఏసీతో పాటు, పలు విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. జగన్‌ను స్వాగతించేందుకు సమైక్యవాదులు, అడ్డుకునేందుకు తెలంగాణవాదులు చెరోవైపు మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో మోహరించారు. ఉద్యమకారులను సమైక్యవాదులు రెచ్చగొట్టడంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. సమైక్యవాదుల తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి కంకరరాళ్లనే ఆయుధాలుగా చేసుకొని ప్రతిఘటించారు. తెలంగాణ ఉద్యమకారులు పోలీసుల తుపాకీ తూటాలకు ఎదురొడ్డి నిలిచారు. మానుకోట రైల్వేస్టేషన్‌లో పెద్దఎత్తున గుమిగూడిన జనం జగన్‌తోపాటు ఆయన అనుచరులకు వ్యతిరేకంగా 'జగన్ గోబ్యాక్'.. అంటూ వెయిటింగ్ రూమ్‌లోకి దూసుకు వచ్చే ప్రయత్నం చేశారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఉద్యమకారులపై దాడికి దిగారు. వెంటనే రెండో ప్లాట్‌ఫామ్ నుంచి ఉద్యమకారులు రాళ్లతో దాడి చేశారు. పోలీసులు కాల్పులు జరుగపడంతో 15 మంది, రాళ్ల దెబ్బలకు మరో 25మంది గాయపడ్డారు. రైల్వేస్టేషన్ రణరంగంగా మారింది. ఆ తర్వాత కాలంలో ఈ ఘటనే తెలంగాణ ఉద్యమానికి మరింత స్ఫూర్తిగా నిలిచింది.





బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న భాస్కర్‌రావు

యూబీఐ బ్యాంకు ప్రారంభం

గీసుగొండ, జూన్ 1 : 16వ డివిజన్ ధర్మారం శివారులో గల హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్‌ను యూబీఐ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రుణాలు, గోల్డ్ లోన్స్ ఇస్తామని, రుణాలు తీసుకున్న వారు సకాలంలో తిరిగి చెల్లిస్తే మరింత ఎక్కువగా రుణాలు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూబీఐ రీజినల్ హెడ్ సత్యం, బ్రాంచ్ మేనేజర్ ఉదయ్‌కుమార్, కాంప్లెక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల విక్రయదారుల అరెస్టు

- రెండు చోట్ల పట్టుబడిన రూ.10లక్షల విలువైన నకిలీ విత్తనాలు
- 122 లీటర్ల నిషేధిత గడ్డి మందు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న పోలీసు అధికారులతో సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, జూన్ 1: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సంగెం మండలంలో రెండు ప్రాంతాల్లో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడిని టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు కలిసి అరెస్టు చేశారు. ఈ రెండు సంఘటనల్లో రూ.10 లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, రూ.1లక్ష పదివేల విలువైన 122 లీటర్ల నిషేధిత గడ్డి మందును స్వాధీనం చేసుకున్నారు. శనివారం హనుమకొండలోని కమిషనరేట్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

సంగెం మండలం గాంధీనగర్‌కు చెందిన కొడూరి శ్రీనివాస్‌రావు తన బంధువైన సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన నగా మల్లేశ్వర్‌రావుతో కలిసి నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బారావు వద్ద నకిలీ పత్తి విత్తనాలు, గడ్డిమందు తక్కువ ధరకు కొనుగోలు చేశారు. రైతులకు మాయమాటలు చెప్పి శ్రీనివాస్‌రావు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు శనివారం దాడి చేసి నకిలీ పత్తి విత్తనాలు, గడ్డిమందు స్వాధీనం చేసుకుని శ్రీనివాస్‌రావును అదుపులోకి తీసుకున్నారు. మరో సంఘటనలో సంగెం మండలం తిమ్మాపూర్‌గ్రామానికి చెందిన మెంతుల రాజేష్, ప్రభుత్వం నిషేధించిన గడ్డిమందు ఇంటి వద్ద అక్రమంగా విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీ చేసి గడ్డిమందు స్వాధీనం చేసుకుని రాజేష్‌ను అరెస్టు చేశారు.

ఈ రెండు సంఘటనల్లో రూ.10లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలు, 122 లీటర్ల నిషేధిత గడ్డిమందు స్వాధీనం చేసుకుని విక్రయిస్తున్న శ్రీనివాస్‌రావు, రాజేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు మల్లేశ్వర్‌రావు, సుబ్బారావు పరారీలో ఉన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా చేసినా, విక్రయించినా పీడీ యాక్ట్ పెడతామన్నారు. కాగా, ఈ రెండు సంఘటనల్లో ప్రతిభ కనబరిచిన ట్రెయినీ ఐపీఎస్ శుభంనాగ్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐలు సార్ల రాజు, ఎస్.రవికుమార్, ఎస్‌ఐలు నరేష్, ఏఈవో సల్మాన్ పాషా, వ్యవసాయ అధికారి యాకయ్య, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఏఎస్‌ఐ ఉప్పలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, శ్రీనాథ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్లు రాజేష్, బిక్షపతి, సురేష్, సాంబరాజు, నరేష్, కిరణ్, శ్రావణ్, సతీష్, శ్రీనివాస్, నాగరాజులను కమిషనర్ అభినందించారు.

కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలి

దుగ్గొండి, జూన్ 1 : కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మన్ నియామించి రూ.500 కోట్లు కేటాయించాలని గౌడ జన హక్కుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని చలపర్తి గ్రామంలో ఇటీవల తాటి చెట్టు నుంచి పడి గాయపడిన గీత కార్మికుడు కోల యుగేందర్ గౌడ్‌ను శనివారం రమేశ్‌గౌడ్ పరామర్శించి, మాట్లాడుతూ గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వాటిని విడుదల చేసి గీత కార్మికులను ఆదుకోవాలన్నారు. గీత కార్మికులకు ద్విచక్రవాహనాలు, సేఫ్టీ మోకులు అందించాలన్నారు. పరామర్శలో మద్దెల సాంబయ్య గౌడిశాల అశోక్‌గౌడ్, తడుక కొంరెల్లిగౌడ్, తిరుపతిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రడం రవీందర్‌గౌడ్, కోల మహేందర్, దూలం తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠినచర్యలు

- ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు

ఖానాపురం, జూన్ 1 : గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ నాగేందర్‌రావు అన్నారు. గుడుంబా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నాజీతండా, బోటిమీది తండాల్లో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 35లీటర్ల గుడుంబా, 100కేజీల బెల్లం, 5కేజీల పటిక సాధీనం చేసుకొని 2000లీటర్ల బెల్లం, చెక్కర పానకాన్ని ధ్వంసం చేశామని ఆయన తెలి పారు. మొత్తం 9 కేసులు నమోదు చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామన్నా రు. దాడుల అనంతరం గుడుంబా వల్ల కలిగే అనర్థాలను, నేరాలకు పాల్పడిన వారికి విధించే శిక్షలను గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గుడుంబా రవాణా చేసినా, తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్ర మంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు మురళీధర్, శ్రీనివాస్‌రెడ్డి, సీఐలు రమేష్‌చందర్, నరేష్‌రెడ్డి, ఎస్సైలు రఘుపతి, రాజన్న, శిరీష, పీసీలు మహేందర్, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సభ



సభలో మాట్లాడుతున్న పశువైద్యాధికారి వింధ్య

నర్సంపేట టౌన్, జూన్ 1 : నర్సంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. స్థాని క మండల పరిషత్ సమావేశ గదిలో ఎంపీపీ కళావతి అధ్యక్షతన శనివారం మండల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పని తీరుపై అధికారులు సభకు వివరించారు. సంబంధిత శాఖల అధికారులు ఎవ్వరూ హాజరు కాకుండా ఇన్‌చార్జి అధికారులు హాజరుకావడంతో తమ శాఖల నివేదికలను చదువుకుంటూ వెళ్లారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు తీసుకెళ్లాలని సూచించారు. భాంజిపేట పశువైద్యాధికారి వింధ్య మాట్లాడుతూ రైతులు తమ పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్ఐ రజాక్ మాట్లాడుతూ సీవిల్ సప్లయ్ ద్వారా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సక్రమంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఐసీడీఎస్, విద్య, వైద్యశాఖలపై ఇన్‌చార్జి అధికారులు నివేదికలను సభలో చదివి వినిపించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎలాంటి తీర్మానాలు చేయలేదు. ఈ సభలో ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఎదుట నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నర్సంపేట, జూన్ 1 : నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పోస్టుల భర్తీలో నిబంధనలను పాటించని ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీఎస్ఎఫ్, పీడీఎస్ యూ,ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ కళాశాలలో ప్రభుత్వం 12 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా, దానికి అదనంగా మరో 20 పోస్టులకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఏజెన్సీ వాళ్లు పోస్టులను భర్తీ చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నోటిఫికేషన్ లేకుండా భర్తీ చేసిన 20 పోస్టుల ను వెంటనే రద్దు చేసి తిరిగి నియామకాలు చేపట్టాలని కోరారు. లేని ఎడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి అల్వాల నరేష్, సాయి, ప్రశాంత్, భూషణ్‌పటేల్ పాల్గొన్నారు.

అందాల 'కోట'



ఖిలావరంగల్ మధ్యకోటలో ఉన్న కాకతీయుల నాటి శిల్పాలు

- ఆకట్టుకుంటున్న కాకతీయుల కట్టడాలు
- అబ్బురపరుస్తున్న శిల్ప సంపద
- గుండుచెరువులో బోటింగ్‌తో ఆహ్లాదం
- ఏటేటా పెరుగుతున్న పర్యాటకులు
- పండుగలు, పర్వదినాల్లో సందడే సందడి
- మౌళిక వసతులు లేక ఇక్కట్లు



కాకతీయుల కాలంనాటి కీర్తితోరణం

ఖిలావరంగల్, జూన్ 1 : విద్యా సంస్థలకు సెలవులు రావడం, వేసవిలో కుటుంబంతో ఆహ్లాదంగా గడిపేందుకు ప్రతి ఒక్కరూ ఉత్సాహం చూపుతుంటారు. కొందరు సుదూర ప్రాంతాలకు టూర్‌కు వెళ్తుంటారు. ఇదిలావుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు పర్యాటక ప్రాంతాలు సందడి చేస్తున్నాయి. అలాగే వరంగల్, హనుమకొండలోని పలు ప్రాంతాలను సందర్శించి నగరవాసులు, ఇతర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు ఆనందం పొందుతున్నారు. రామప్ప, లక్నవరం, పాకాల, హనుమకొండలోని వేయిస్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, పద్మాక్షి దేవాలయం, హంటర్ రోడ్‌లోని వనవిజ్ఞాన్, సైన్స్ సెంటర్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారుతున్నాయి. వీటితోపాటు ఖిలావరంగల్ కోట సందర్శకులను ఆకర్షిస్తూ ఏటేటా వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. వేసవిలో ఆహ్లాదంగా గడిపేందుకు కోట అనువైన ప్రాంతం కావడంతో ఎంతో మంది ఇక్కడికి రావడానికి ఉత్సాహం చూపుతున్నారు. అందుకే పర్వదినాలు, వీకెండ్, సండే రోజుల్లో పర్యాటకులతో సందడిగా మారుతోంది.



మధ్యకోటలో..



మధ్యకోటలో ఉన్న ఖుష్‌మహల్



పడమరకోట ప్రధాన ద్వారం

కోట అందాలు..

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన కాకతీయుల కళాఖండాలు, కట్టడాలు, నిర్మాణాలకు ఖిలావరంగల్ కోట పెట్టింది పేరు. ప్రధాన ద్వారం పడమరకోట చెమన్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం, బొడ్రాయి, గణపతి విగ్రహం, నాగమయ్య దేవతా విగ్రహాల ఆనవాళ్లు దేశ విదేశాల పర్యాటకులను అలరిస్తున్నాయి. మధ్యకోటలోని ఏకశిల పిల్లల పార్కు, చారిత్రక కట్టడాలైన కీర్తితోరణాలు, ఏకశిలగుట్ట, గుండు చెరువు, ఖుష్‌మహల్, సింగారపు బావి, స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయం, శివ, రామాలయం, వేంకటేశ్వరస్వామి, లక్ష్మీకొండల దేవాలయం, శిల్పాల ఆవరణ, గుర్రపుశాల, రాతి, మట్టి కోటలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే కాకతీయుల వైభవాన్ని చాటే 60 నిమిషాల లైట్ అండ్ సౌండ్ షో, నాటి అలంకరణ, వంటపాత్రలు, కత్తులు, విల్లంబులు, బరిసెలు, ఆభరణాలు, నాణాలు భద్రపరిచిన మ్యూజియం దేశ విదేశీ పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తోంది.

వసతులు కల్పించాలి..

పర్యాటకుల కోసం ఖిలావరంగల్‌లో హరిత లాంటి హోటళ్లు, కాటేజీలను అందుబాటులోకి తేవాలని పర్యాటకులు కోరుతున్నారు. దేశ విదేశాల నుంచి సందర్శకుల తాకిడి పెరుగుతున్నా సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. లాడ్జింగ్, బోర్డింగ్ సదుపాయం లేక హనుమకొండ, ఖాజీపేట లాంటి పట్టణాలకు బస కోసం వెళ్తున్నారు. ఖిలావరంగల్ కోటకు రావడానికి సరైన రవాణా వ్యవస్థ లేక సొంత వాహనాలలో వచ్చి వెళ్తున్నారు. అలాగే, రెస్టారెంట్లు, తాగునీరు, అధునాత మరుగుదొడ్లు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



మధ్యకోటలోని రాతికోట

బడిబాటకు వేళాయే..

(3వ పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు కృషి చేయాలి.

నిర్దేశిత లక్ష్యాలివే..

ఆవాస ప్రాంతంలోని పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలి. బడిబయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలి. ప్రభుత్వ విద్యతో పాటు విద్యార్థులకు అందిస్తున్న పథకాలను తల్లిదండ్రులకు వివరించాలి. పాఠశాలల సమీప అంగన్‌వాడీ కేంద్రాల్లో పాఠశాల వయస్సుగల పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను గుర్తించి వాటిల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి ప్రవేశాలను గణనీయంగా పెంచాలి. బాలిక విద్యకున్న ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించి బాలికలను పాఠశాలలకు రెగ్యులర్‌గా వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. విద్యాహక్కు చట్టంపై తల్లిదండ్రులతో పాటు ఆవాస ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పాఠశాలల్లో జరిగే ప్రతీ సమావేశానికి హాజరయ్యే విధంగా అవగాహన కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ విద్య, కంప్యూటర్ ఎడ్యుకేషన్ తదితర అంశాలను తల్లిదండ్రుకు తెలియజెప్పాలి.

సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు పంపాలి

- జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి

వరంగల్ సిటీ, జూన్ 1 : సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి పంపాలని జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలోని ఒక మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి, కల్లు గీతా పారిశ్రామిక సహకార సంఘానికి ఎన్నికలను రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6 నుంచి 28 మధ్యలో నిర్వహిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి యొక్క సంబంధిత ఫంక్షనల్ రిజిస్ట్రర్లు, వారి ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలని తెలిపారు. జూన్ 6 నుంచి 28 వరకు 348 వృత్తి పరమైన సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తుందని తెలిపారు.

సమర్థవంతంగా విధులు నిర్వర్తించండి

- బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

వరంగల్ కార్పొరేషన్, జూన్ 1 : బల్దియా పరిధిలో పలు ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లుగా నియమించబడిన సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని నగర పాలక సంస్థ అదనపు కమిషన్ అనిసుర్ రషీద్ సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సిబ్బంది విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగర వ్యాప్తంగా 66 డివిజన్‌లలో వార్డు ఆఫీసర్లను నియమించామన్నారు. డివిజన్ల స్థాయిలో స్థానిక కార్పొరేటర్‌లను సమన్వయం చేసుకుని ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. రాష్ట్ర మున్సిపల్ చట్టం 2019 ప్రకారం వీఆర్ఏ, వీఆర్‌వోలను బిల్‌కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లుగా నియమించినట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరు జాబ్‌చాట్‌పై అవగాహన పెంచుకుని శానిటేషన్, నీటిసరఫరా, పెన్షన్, పన్నుల వసూలుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆర్ఐలతో సమన్వయం చేసుకుని పన్నుల వసూళ్ల టార్గెట్‌ను చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, కృష్ణారెడ్డి, ఆర్‌వోలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

జిమ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

వరంగల్ కార్పొరేషన్ : గ్రేటర్ వరంగల్ కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలోని జిమ్‌ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. ఇటీవల 'ఆంధ్రజ్యోతి' మినీలో 'ఉత్సవ విగ్రహంలా ఇండోర్ స్టేడియం' అనే కథనానికి బల్దియా అధికారులు స్పందించారు. కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశాల మేరకు శనివారం నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అధికారులతో కలిసి ఇండోర్ స్టేడియంను క్షేత్రస్థాయిలో సందర్శించారు. జిమ్‌లో తప్పుపడుతున్న సామగ్రిని మరమ్మతు చేయించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో శంకర్‌లింగం, ఎస్ఎఫ్‌వో దయానంద్, బ్యాడ్మింటన్ కోచ్ శ్రీధర్ పాల్గొన్నారు.



జిమ్ పరికరాలను పరిశీలిస్తున్న అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజి వాకడే



పోచమ్మకుంటలో భవనాన్ని పరిశీలిస్తున్న నగర కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, జూన్ 1: బల్దియా పరిధిలో చేపట్టిన పనులలో నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు జరుగుతాయని నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. నగరంలోని సరేంద్రపురికాలనీ, 100 ఫీట్ల రోడ్డు, వడ్డెపల్లి ప్రాంతాల్లో శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం అబివృద్ధి పనులు చేపట్టారా? అని కొలతలు కలిపించి మరీ పరిశీలించారు. ఈ సందర్భం కమిషనర్ మాట్లాడుతూ.. నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ఏఈలు మాత్రమే సంబంధిత పనులకు రికార్డులు చేయాలని ఆదేశించారు. అనంతరం పోచమ్మకుంటలో టౌన్‌ప్లానింగ్ అనుమతులకు సంబంధించి అక్యుపెన్సీ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజయ్య, డీఈ విజయ్ కుమార్, ఏఈలు హరికుమార్, మేనకతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతోత్సవాలు

వరంగల్ సిటీ, జూన్ 1 : నగరంలో హనుమాన్ జయంతోత్సవాలను శనివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. 19వ డివిజన్ వివేకానంద కాలనీ మెయిన్‌రోడ్ రెండోగేటు కోతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, ఓని స్వర్ణలత భాస్కర్ హాజరయ్యారు. కార్యక్రమంలో దూపం సంపత్, గుల్లపెల్లి రాజ్‌కుమార్, చిలువేరు శ్రీనివాస్, కొరవి పరమేష్, కత్తెరశాల భరత్, క్యాతం రంజిత్, వేముల నాగరాజు, నగేష్, రాంప్రసాద్, రాజు, రాకేష్‌రెడ్డి, సుభాస్, రవికుమార్, ధామస్, హరీష్, సోను, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు

- వరంగల్ కల్చరల్: హనుమాన్ జయంతి సందర్భంగా ములుగురోడ్‌లోని దత్త క్షేత్రంలో కార్యసిద్ధి అంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్వాభిషేకం(తేనె), చందనాభిషేకం, సుగంధ ద్రవ్య, క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం 41సార్లు హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దత్తక్షేత్రాన్ని సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేందర్‌రెడ్డికి అర్చకులు గోపీకృష్ణశర్మ, ట్రస్టు సభ్యులు ఆశ్రమ ప్రసాదం, శేష వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రాపాక గోపీకృష్ణ శర్మ, ఆశ్రమ ట్రస్టు సభ్యులు వైవీ వామన్‌రావు, డాక్టర్ కంటెం లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కృష్ణప్రసాద్, బెండల అర్జున్ రావు, డాక్టర్ శార్వాణి, కె.విజేందర్‌రెడ్డి, ఎన్.యుగంధర్ పాల్గొన్నారు.
- శంభునిపేట : రంగశాయిపేటలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయుని ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం, పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ప్రత్యేక వాహనంపై హనుమాన్ విగ్రహం, చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. జైశ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో ప్రాంతమంతా మార్మోగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొలుగొడ్డు సారయ్య, విలాసాగరం విశ్వనాదం, లక్కాకుల రాహుల్, దారబోయిన అనిల్, నగేష్, విలాసాగరంల శ్రీను, బొలుగొడ్డు బుచ్చిబాబు పాల్గొన్నారు. విశ్వనాథ కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయంలో గంగు సతీష్ శర్మ, ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రంగశాయిపేటలోని రామలింగేశ్వరాలయంలో వెలిదె ప్రదీప్ శర్మ, గంగు ఉపేంద్రశర్మ, ఆలయ చైర్మన్ ముత్తినేని రామ్మూర్తి ఆధ్వర్యంలో, రామాలయంలో తిరుమల శ్రీధరాచార్యుల ఆధ్వర్యంలో, శంభునిపేటలోని కార్యసిద్ధి హనుమాన్ మందిరంలో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో, సాయినగర్ కాలనీ, గణేష్ నగర్‌లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజ్, పీఏసీఎస్ చైర్మన్ కేడల పద్మజనార్దన్, కార్పొరేటర్‌లో గుండు చందనపూర్ణచందర్, పోశాల పద్మస్వామి, ఇటికాల అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.



ములుగురోడ్‌లోని దత్తక్షేత్రంలో పూజలు

హనుమాన్ మాలధారులు దీక్ష విరమణకు కొండగట్టు క్షేత్రానికి శనివారం బయలు దేరుతున్నారు. రంగశాయిపేటకు చెందిన లక్కాకుల రాహుల్, బజ్జూరి గంగాధర్, కొంతం రాహుల్, బైరి వంశీ, పున్నం సిద్దులు శనివారం రంగశాయిపేటలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయం నుంచి కొండగట్టుకు కాలినగకన బయలుదేరారు. 116 కిలో మీటర్ల దూరాన్ని మూడున్నర రోజులలో పూర్తి చేయనున్నారు.

- ఖిలావరంగల్: ఖిలావరంగల్ మెట్టుకోటలోని హనుమాన్ దేవాలయం, తూర్పుకోటలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో, శివనగర్‌లోని రామాలయంలో, లేబర్‌కాలనీలోని పంచముఖ నాగవీరేంద్రస్వామి దేవాలయంలో అర్చకులు హనుమాన్ చాలీసా, పారాయణం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. అండర్ బ్రిడ్జి రాజేష్ హోటల్ వద్ద ఓం నమోఃనమా పరపతి సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ముందుగా హనుమాన్ చిత్ర పటానికి పూజలు చేసి, అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు రాజేష్ ఉపాధ్యాయ్, తౌటం కామేశ్వర్, వి. రాంచందర్, బజ్జూరి ప్రభాకర్, కొత్త రమేష్, ము త్తినేని శ్రీనివాస్, కొలారియా భగవాన్, రాజన్న, మంగ కోటి పాల్గొన్నారు.
- గిర్మాజీపేట : శీగోవిందరాజస్వామి గుట్ట దిగువన కొలువైన క్షేత్రపాలకుడు శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో హనుమత్ జయంతి పూజలు జరిగాయి. అర్చకులు వరయోగుల వేణుమాధవ్ స్వామి,శ్రీకాంత్ స్వామి,జగన్నాథం, వేణు స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణతో విశేష పూజలు చేశారు. అనంతరం మహాఅన్నదానం జరిగింది. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, ఆలయ ధర్మకర్త మారిపెల్లి సంజీవ రావు, కాంగ్రెస్ నాయకుడు చింతాకుల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గోవిందరాజుల గుట్ట శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమత్ జయంతి పూజలు



వివేకానంద కాలనీలో కోతి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న భక్తులు



రంగశాయిపేటలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయుడి ఆలయంలో..



శివనగర్‌లోని రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL ఆదివారం 2 జూన్ 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ఉద్యమకారులకు ఆహ్వానం

ఖానాపురం, జూన్ 1: హైదరాబాదులో ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలకు మండలంలోని తెలంగాణ ఉద్యమకారులైన రజనీకాంత్, కోడి మల్లేష్, చూడి లింగారెడ్డి, జాఫర్, సమ్మద్‌లకు తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం పలికినట్లు శనివారం వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకుడు రజనీకాంత్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వకుండా అవమానించిందన్నారు. తెలంగాణ వనరులను దోచుకొని రెండు తరాల నిరుద్యోగుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడం, నిరుద్యోగుల స్వప్నాలకు బాటలు వేసే ప్రయత్నం చేయడం హర్షనీయం అన్నారు. అందుకే నేడు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడం కోసం హాజరుకాబోతున్నామని తెలిపారు.

గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరణ

• ప్రియురాలు ఆత్మహత్యాయత్నం..

రాయపర్తి, జూన్ 1 : ప్రేమించి గర్భవతిని చేసిన ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో ప్రియురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి, రాయపర్తికి చెందిన యువకుడు ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం ఇరు కుటుంబాలకు తెలియడంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి ప్రియుడికి రూ.లక్ష జరిమానా విధించడంతోపాటు, ఇద్దరూ వేర్వేరుగా ఉండాలని తీర్మానించారు. అనంతరం మళ్లీ ప్రేమికులు తరచూ కలుసుకుంటూ ఉండడంతో యువతి గర్భందాల్చింది. ప్రస్తుతం ఆమె ఏడు నెలల గర్భవతి. పలుమార్లు పెళ్లి చేసుకోవాలని ప్రియుడిని కోరగా దాటవేశాడు. దీంతో మనస్తాపం చెందిన యువతి శనివారం రాత్రి రాయపర్తిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. నమ్మించి గర్భవతిని చేసి, ఇప్పుడు కాదంటున్నాడని, ఎలాగైనా తమకు న్యాయం చేయాలని యువతి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సాదాసీదాగా మండల సభ



మండల సభలో మాట్లాడుతున్న పశువైద్యాధికారి డాక్టర్ వింధ్య

నర్సంపేట టౌన్, జూన్ 1 : నర్సంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. స్థాని క మండల పరిషత్ సమావేశ గదిలో ఎంపీపీ కళావతి అధ్యక్షతన శనివారం మండల సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా వివిధ శాఖల పనితీరుపై అధికా రులు సభకు వివరించారు. సంబంధిత శాఖల అధికారులు ఎవ్వరూ హాజరు కాకుండా ఇన్‌చార్జి అధికారులు హాజరుకా వడంతో తమ తమ శాఖల నివేదికలను చదువుకుంటూ వెళ్లారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు తీసుకెళ్లాలని సూచించారు. భాంజిపేట పశువైద్యాధి కారి డాక్టర్ వింధ్య మాట్లాడుతూ రైతులు తమ పశువులకు వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్ఐ రజాక్ మాట్లాడుతూ సీవిల్ సప్లయ్ ద్వారా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సక్రమంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఐసీడీఎస్, విద్య, వైద్యశాఖలపై ఇన్‌చార్జి అధికారులు నివేదికలను సభలో చదివి వినిపించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎలాంటి తీర్మాణలు చేయలేదు. ఈ సభలో ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఎదుట నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నర్సంపేట, జూన్ 1 : నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పోస్టుల భర్తీలో ప్రభుత్వ నిబంధనలను పా టించని కళాశాల ప్రిన్సిపా ల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీఎస్ఎఫ్, పీడీఎస్ యూ,ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ కళాశాలలో ప్రభుత్వం 12 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా, దానికి అదనంగా మరో 20 పోస్టులకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఏజెన్సీ వాళ్ల పోస్టులను భర్తీ చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నోటిఫికేషన్ లేకుండా భర్తీ చేసిన 20 పోస్టుల ను వెంటనే రద్దు చేసి తిరిగి నియామకాలు చేపట్టాలని కోరారు. లేని ఎడల ఆందో ళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి అల్వాల నరేష్, సాయి, ప్రశాంత్, భూషణ్‌పటేల్ పాల్గొన్నారు.

దళిత ప్రతినిధులను అవమానించడం సరికాదు

వర్ధన్నపేట, జూన్ 1 : వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుపై స్వేరో యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ విభాగం చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహుజన నినాదంతో సబ్బండ వర్గాల ప్రజలను ప్రవీణ్‌కుమార్ మోసం చేసి దొరల పంచన చేరారని ఆరోపించారు. పదవిలో ఉన్నపుడు చేసిన అవినీతి అక్రమాలు బయటపడతాయని కేసీఆర్ సూచనల మేరకే పదవికి రాజీనామా చేశారని పేర్కొన్నారు. ఆర్ఎస్పీ వలలో బహుజ సమాజం పడదని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్

పర్వతగిరి, జూన్ 1 : ఉపా ధ్యాయుల బదిలీలు, పదోన్న తులు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్య క్షుడు మేకిరి దామోదర్ అన్నారు. శనివారం సంఘం మండల అధ్యక్షుడు వరం గంటి సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బదిలీ అయి రిలీవ్ కానీ ఉపాధ్యా యులను పాఠశాలల ప్రారం భం నాటికే నూతన పాఠశాలల్లో జాయిన్ అయ్యే విధంగా ఉత్తర్వులు జారీచే యాలన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్‌చేశారు. జిల్లా కార్యదర్శి పాక శ్రీనివాస్ మాట్లాడుతూ సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయెంబర్స్‌మెంట్, జీపీ ఎఫ్, సరెండర్ తదితర సప్లిమెంటరీ బిల్లులన్నింటినీ, నాలుగు విడతల డీఏలను వెంటనే మంజూరుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుండు కరుణాకర్, ఉపాధ్యక్షుడు పరిమళ శివప్రసాద్, కోశాధికారి రమావత్ శ్రీనివాస్, కార్యదర్శి పొడిచేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు నుంచి పడి ఒకరికి గాయాలు



గాయపడ్డ వెంకన్న

నెక్కొండ, జూన్ 1: నెక్కొండ మండలం అలంకానిపేటలో శనివారం సాయం త్రం ప్రమాద వశాత్తు ఆర్టీసీ బస్సు నుంచి పడి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108 వాహనలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు ఎడా వెంకన్న అలంకానిపేట గ్రామంలో పంక్షన్‌కు హాజరై బస్సు ఎక్కి సొంత గ్రామానికి వస్తున్నాడు. బస్సు డోరు వద్ద నిలబడిన వెంకన్న ప్రమాదవశాత్తు కింద పడగా అతని రెండు కాళ్లపై నుంచి బస్సు టైర్లు వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బస్సు నిలిపిన డ్రైవర్ 108 సమాచారం ఇవ్వగా వెంకన్నను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వైభవంగా హనుమాన్ జయంతి

నెక్కొండ, జూన్ 1 : మండలంలోని పలు గ్రామాల దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం వైభవంగా జరిపారు. నెక్కొండలోని శ్రీపంచముఖాంజనేయస్వామి, శ్రీరామలింగేశ్వరస్వామి, బొడ్రాయి ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ విగ్రహాన్ని చందనంతో అలంకరించి ఆంజనేయస్వామికి ఇష్టమైన తమలపాకులు, వడమాలల ధారణతో అలంకరించిన భక్తులు పూజలను జరిపారు. హనుమాన్ మాలధారణ భక్తులు దేవాలయాల్లో ఇరుముడి కట్టుకొని దీక్ష విరమణకు భయలు దేరారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో సామాన్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలయాల అర్చకులు బీవీఎన్ శాస్త్రీ, శ్రావణ్‌శాస్త్రీ, భవిశాస్త్రీ, గోపాలకృష్ణలు పూజలను జరిపారు.

• చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పాతముగ్దుంపురంలో ములక కళావతి- ఐలయ్య దంపతులు, కుమారుడు ములక రేవంత్ పండ్లు, మజ్జిక ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈగ సత్యనారాయణ, వెంగళదాసు రవిందర్, మాజీ జడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, పోలేపల్లి భిక్షపతి, కందకట్ల సాంబయ్య, మంకు ప్రదీప్, బూషబోయిన రాజేష్, సదానందం, కేతిడి సమ్మిరెడ్డి, మంజుల విజయ, కవిత రామక్క, భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.



గీసుగొండ పంచముఖ హనుమాన్ ఆలయంలో భక్తుల మొక్కులు

• ఖానాపురం: మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం గోనుగుంట్ల పెద్దారావు, కొమ్మిడి నర్సిరెడ్డి, గ్రామస్థుల సహకారంతో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా పెద్దమ్మగడ్డలో హోమ పూజలు, చందన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఉప్పు రాజు, కమిటీ సభ్యులు మేర్గు రాజు, ముడుసు రమేష్, తూడి కోటి, రంగు కుమార్, గంగపురం రాజు, మర్రి రామస్వామి, సాయిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

• గీసుగొండ : హనుమాన్ జయంతోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. మండలంలోని పలు హనుమాన్ ఆలయాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కొనాయిమాకుల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. హనుమాన్ దీక్షాస్వాములు మాల విరమణలు చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి తరలి రావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఆలయంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సీతా ఆనంద్‌సా, వారి సోదరులు, ఆలయ ప్రధాన అర్చకుడు జాగర్లపూడి అయ్యప్పశర్మ, భక్తులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళాలు

హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా శ్రీరామపురంలో నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయానికి పలువురు భక్తులు విరాళాలు అందచేశారు. రాగిలి అనిల్ రూ.25 వేలు, బాసాని సుధాకర్‌రెడ్డి రూ.20 వేలు, బొమ్మగాని నరేందర్ రూ.15 వేలు, గుండాల ధర్మయ్య రూ10 వేలు, దొనికెల రాములు రూ.10వేలు ఆలయ కమిటీకి అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ రడం శ్రావ్యభరత్, మాజీ ఉపసర్పంచ్ దర్మనాల కుమారస్వామి, రాజు, గజ్జి రవి, బొమ్మగాని రవికుమార్, కుమారస్వామి, గుండాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ ఉద్యోగులతో పన్నుల వసూళ్లు

వర్ధన్నపేట, జూన్ 1 : పురపాలికల్లో పారదర్శకతను పెంచేందుకు చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగా ఆస్తి పన్ను విధానంలో మార్పులు చేసి ఇక నుంచి మునిసిపాలిటీల్లో రెగ్యులర్ సిబ్బందికే పన్ను వసూళ్ల బాధ్యతలను అప్పగించింది. మునిసిపాలిటీల్లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నగదు లావాదేవీల బాధ్యతలను రెగ్యులర్ ఉద్యోగులు, రెవెన్యూశాఖ నుంచి మునిసిపాలిటీలకే కేటాయించబడిన వార్డు అధికారులకు అప్పగిస్తూ మునిసిపల్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీల్లో ఎక్కువగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పన్నుల వసూలు చేపడుతుంటారు. ఇంటింటికి వెళ్లి ఎంత పన్ను ఉంది వివరించి వసూలు చేసి రశీదు ఇస్తారు. వసూలైన మొత్తాన్ని మునిసిపాలిటీలోని క్యాస్ కౌంటర్‌లో చెల్లిస్తారు. ఈ సిబ్బందికి హ్యాండ్ హెల్డ్ మిషన్‌లు ఇస్తారు. వాటిలో పీటీఐ నెంబర్ నమోదు చేస్తే ఎంత పన్ను ఉందనేది తెలిసిపోతుంది. ఈ యంత్రాలు మాత్రం రెగ్యులర్ సిబ్బంది పేరిట ఉంటాయి. వీటి ద్వారా పన్నులు వసూలు చేసేది పొరుగు సేవల సిబ్బందే. మునిసిపాలిటీల్లో ఉద్యోగుల కొరత కారణంగా ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆస్థి పన్ను వసూళ్లకు సంబంధించి విధులు చేపడుతున్నారు. వారు అవకతవకలకు పాల్పడితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం లేదు. దీంతో వారిని ఆ విధుల నుంచి తప్పించి రెగ్యులర్ ఉద్యోగులు నగదు లావాదేవీలలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.

ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తాం

ఇస్సంపల్లి జోనా, మునిసిపల్ కమిషనర్, వర్ధన్నపేట



రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వుల మేరకు మునిసిపాలిటీలో పన్ను వసూలును రెగ్యులర్ సిబ్బంది చేపట్టేలా చూస్తాం. ఇక నుంచి నగదు లావాదేవీలవిషయంలో పొరుగుసేవల సిబ్బంది ప్రమేయం లేకుండా చర్యలు తీసుకుంటాం.

అకస్మాత్తుగా కూలిన వేపవృక్షం



పనికరలో నేల కూలిన వేప వృక్షం

నెక్కొండ, జూన్ 1 : నెక్కొండ మండలం నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారిలోని పనికర గ్రామంలో తారు రోడ్డు ప్రక్కనే ఉన్న వేపవృక్షం శనివారం ఉదయం ఆకస్మాత్తుగా నేల కూలడంతో ప్రజలు, బాటసారులు భయాందోళనకు గురైనారు. ఎన్నో ఎండ్ల నాటి నుంచి ఉంటున్న ఈ వేపవృక్షం ఎలాంటి గాలివాన లేని సమయంలో నేలకూలిన సమయంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలు, ప్రజలు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. అయితే చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలడంతో వాహనాల రాకపోకలు స్తంభించడంతో విషయం తెలుసుకున్న ఎస్సై మహేందర్ పోలీసు, జీపీ సిబ్బంది, గ్రామ ప్రజల సహాయంతో చెట్టును గంట వ్యవధిలో తొలగించారు.

సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాధనలు పంపాలి

• జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి

వరంగల్ సిటీ, జూన్ 1: సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాధనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి పంపాలని జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలోని ఒక మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి, కల్లు గీతా పారిశ్రామిక సహకార సంఘానికి ఎన్నికలను రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6 నుంచి 28 మధ్యలో నిర్వహిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి యొక్క సంబంధిత ఫంక్షనల్ రిజిస్ట్రర్లు, వారి ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలని తెలిపారు. జూన్ 6 నుంచి 28 వరకు 348 వృత్తి పరమైన సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తుందని తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



నర్సంపేటలోని ఓ ఫర్టిలైజర్స్ షాపులో తనిఖీ చేస్తున్న అధికారులు

నర్సంపేట టౌన్, జూన్ 1 : నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ అధికారి కృష్ణకుమార్, టౌన్ సీఐ రమణమూర్తిలు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు శనివారం పట్టణంలోని పలు విత్తన, పురుగు మందుల షాపులను తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపుల్లోని విత్తన స్టాకు రిజిష్టర్, బిల్లులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విత్తనాలను బ్లాక్ చేసినా, రైతులకు ఇబ్బందులకు గురిచేస్తేవ్యాపారులపై చర్యలు తప్పవన్నారు.

• ఖానాపురం: విత్తన డీలర్లు రైతులకు ప్రభుత్వ అనుమతి ఉన్నటువంటి నాణ్యమైన విత్తలనువిక్రయించాలని ఎస్సై రఘుపతి, ఏవో శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ, పోలీస్‌లు, రెవెన్యూ అధికారులు పలు ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను తనఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు విధిగా బిల్లులు అందించాలన్నారు. రైతులు విత్తన నాణ్యతపైన సందేహాల నివృత్తికోసం వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, ఐలేష్, సారయ్య పాల్గొన్నారు.

• గీసుగొండ : మండలంలోని గీసుగొండ, మనుగొండ, ఎలుకుర్తి ఎరువుల షాపులను పోలీస్, రెవిన్యూ, వ్యవసాయశాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఏవో హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ షాపుల నిర్వాహకులు విధిగా స్టాక్ రిజిస్టర్‌లనుపెట్టి ఎప్పటికపుడు వివరాలను అందులో పొందుపరుచాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన సరుకుల వివరాలు కూడా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, డీటీ రవిందర్‌రావు పాల్గొన్నారు.

• నల్లబెల్లి: రైతులకు ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని పోలీస్, వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపుల్లో పలు శాఖాధికారు లు తనిఖీలను నిర్వహించారు. అనుమతి లేని విత్తనాలను, నకిలీ విత్తనాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీ చేసిన అధికారు లు రూరల్ సీఐ రాజగోపాల్, స్థానిక ఎస్సై రామారావు, ఏవో పరమేశ్వర్, ఆర్ఐ రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

• రాయపర్తి: మండలంలోని ఆయా గ్రామాల్లోని విత్తన డీలర్లకు మండల కేంద్రంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ ప్రారంభంలో రైతులకు అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. డీలర్లందరూ లైసెన్సులు కలిగి ఉండాలని, షాపుల్లో ఉన్న స్టాక్‌ను బోర్డులపై ప్రదర్శించాలన్నారు. గడువు తేదీ ముగిసిన విత్తనాలను విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈకార్యక్రవ ంలో ఏవో వీరభద్రం, ఎస్సై సందీప్, ఏఎస్సై సదానందం, డీలర్లు రమేష్, సతీష్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల విక్రయదారుల అరెస్టు

• రెండు చోట్ల పట్టుబడిన రూ.10లక్షల విలువైన నకిలీ విత్తనాలు

• 122 లీటర్ల నిషేధిత గడ్డి మందు స్వాధీనం • వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



నకిలీ పత్తివిత్తనాలు పట్టుకున్న పోలీస్ అధికారులతో సీపీ

వరంగల్ క్రైం, జూన్ 1 : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సంగెం మండలంలో రెండు ప్రాంతాల్లో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడిని టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు కలిసి అరెస్టు చేశారు. ఈ రెండు సంఘటనల్లో రూ.10 లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, రూ.1లక్ష పదివేల విలువైన 122 లీటర్ల నిషేధిత గడ్డి మందును స్వాధీనం చేసుకున్నారు. శనివారం హనుమకొండలోని కమిషనరేట్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

సంగెం మండలం గాంధీనగర్‌కు చెందిన కొడూరి శ్రీనివాస్‌రావు తన బంధువైన సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన నగా మల్లేశ్వర్‌రావుతో కలిసి నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బారావు వద్ద నకిలీ పత్తి విత్తనాలు, గడ్డిమందు తక్కువ ధరకు కొనుగోలు చేశారు. రైతులకు మాయమాటలు చెప్పి శ్రీనివాస్‌రావు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు శనివారం దాడి చేసి నకిలీ పత్తి విత్తనాలు, గడ్డిమందు స్వాధీనం చేసుకుని శ్రీనివాస్‌రావును అదుపులోకి తీసుకున్నారు. మరో సంఘటనలో సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్, ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందు ఇంటి వద్ద అక్రమంగా విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీ చేసి గడ్డిమందు స్వాధీనం చేసుకుని రాజేష్‌ను అరెస్టు చేశారు.

ఈ రెండు సంఘటనల్లో రూ.10లక్షల విలువైన నకిలీ పత్తివిత్తనాలు, 122లీటర్ల నిషేధిత గడ్డిమందు స్వాధీనం చేసుకుని విక్రయిస్తున్న శ్రీనివాస్‌రావు, రాజేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు మల్లేశ్వర్‌రావు, సుబ్బారావు పరారీలో ఉన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే సహించేదిలేదని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా చేసినా, విక్రయించినా పీడీ యాక్ట్ పెడతామన్నారు. కాగా, ఈ రెండు సంఘటనల్లో ప్రతిభ కనబరిచిన ట్రైయినీ ఐపీఎస్ శుభంనాగ్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐలు సార్ల రాజు, ఎస్.రవికుమార్, ఎస్ఐలు నరేష్, ఏఏవో సల్మాన్ పాషా, వ్యవసాయ అధికారి యాకయ్య, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఏఎస్ఐ ఉప్పలయ్య హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, శ్రీనాథ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్లు రాజేష్, భిక్షపతి, సురేష్ సాంబరాజు, నరేష్ కిరణ్, శ్రావణ్, సతీష్, శ్రీనివాస్, నాగరాజులను కమిషనర్ అభినందించారు.

బాల్య వివాహాలు చేస్తే జైలు శిక్ష



అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

సంగెం, జూన్ 1 : బాల్యవివాహాలు చేస్తే జైలుశిక్ష తప్పదని తరుణి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ రఘువీర్ అన్నారు. మండలంలోని బిక్కోజినాయక్‌తండా శివారు తూర్పుతండాలో బాల్యవివాహాలు, జెండర్ ఈక్వాలిటీపై శుక్రవారం సాయంత్రం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాల్లో గుట్టుచప్పుడు కాకుండా బాల్యవివాహాలు జరిపిస్తున్నారని, బాల్యవివాహాలు చేసినట్లు రుజువైతే అమ్మాయి తల్లీతండ్రి, పెద్దమనుషులతో పాటు పూజారులు కూడా జైలుకు వెళ్లాల్సివస్తుందన్నారు. చిన్న వయసులో పెళ్లి చేసుకునే అమ్మాయిలకు, వారికి పుట్టే పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఓంకార్, తరుణి ఫ్యాకల్టీ పురుషోత్తంరెడ్డి, రాజేందర్, క్లస్టర్ కో-ఆర్డినేటర్ పెండ్లి మౌనిక, అంజలి, కౌన్సిలర్ జ్యోతి, వలంటీర్లు మౌనిక, మానస, దివ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

వర్ధన్నపేట, జూన్ 1 : మేతకు వెళ్లిన దుక్కిటెద్దు ప్రమాదశాత్తు స్టే వైరుకు తాకడంతో విద్యుదాఘాతంతో అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని టీకేతండా సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణ పరిధిలోని టీకేతండా రైతు నెతావత్ దేవోజీకి చెందిన ఎద్దు శనివారం ఉదయం సమీపంలో పొలాల్లోకి మేతకు వెళ్లగా విద్యుత్ స్తంభానికి ఉన్న స్టే వైరు తగలడంతో విద్యుత్ ప్రసారం జరిగి అక్కడికక్కడే మృతిచెందింది. రెక్కాడితేగాని డొక్కాడని గిరిజన రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

• ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు

ఖానాపురం, జూన్ 1: గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ నాగేందర్‌రావు అన్నారు. గుడుంబా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నాజీతండా, బోటిమీది తండాల్లో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 35లీటర్ల గుడుంబా, 100కేజీల బెల్లం, 5కేజీల పటిక సాధీనం చేసుకొని 2000లీటర్ల బెల్లం, చెక్కర పానకాన్ని ధ్వంసం చేశామని ఆయన తెలిపారు. మొత్తం 9 కేసులు నమోదు చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. దాడుల అనంతరం గుడుంబా వల్ల కలిగే అనర్థాలను, నేరాలకు పాల్పడిన వారికి విధించే శిక్షలను గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గుడుంబా రవాణా చేసినా, తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు మురళీధర్, శ్రీనివాస్‌రెడ్డి, సీఐలు రమేష్‌చందర్, నరేష్‌రెడ్డి, ఎస్సైలు రఘుపతి, రాజన్న, శిరీష, పీసీలు మహేందర్, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలి

దుగ్గొండి, జూన్ 1 : కల్లుగీత కార్పొరేషన్‌కు చైర్మన్ నియామించి రూ.500 కోట్లు కేటాయించాలని గౌడ జన హక్కుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని చలపర్తి గ్రామంలో ఇటీవల తాటి చెట్టు నుంచి పడి గాయపడిన గీత కార్మికుడు కోల యుగేందర్ గౌడ్‌ను శనివారం రమేశ్‌గౌడ్ పరామర్శించి, మాట్లాడుతూ గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వాటిని విడుదల చేసి గీత కార్మికులను ఆదుకోవాలన్నారు. గీత కార్మికులకు ద్విచక్రవాహనాలు, సేఫ్టీ మోకులు అందించాలన్నారు. పరామర్శలో మద్దెల సాంబయ్య, గోడిశాల అశోక్‌గౌడ్, తడుక కొంరెల్లిగౌడ్, తిరుపతిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రడం రవీందర్‌గౌడ్, కోల మహేందర్, దూలం తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

యూబీఐ బ్రాంచ్ ప్రారంభం

గీసుగొండ, జూన్ 1 : 16వ డివిజన్ ధర్మారం శివారులో గల హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్‌ను యూబీఐ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రుణాలు, గోల్డ్ లోన్స్ ఇస్తామని, రుణాలు తీసుకున్న వారు సకాలంలో తిరిగి చెల్లిస్తే మరింత ఎక్కువగా రుణాలు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూబీఐ రీజినల్ హెడ్ సత్యం, బ్రాంచ్ మేనేజర్ ఉదయ్‌కుమార్, కాంప్లెక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బడిబాటకు వేళాయే..

(3వ పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు కృషి చేయాలి.

నిర్దేశిత లక్ష్యాలివే..

ఆవాస ప్రాంతంలోని పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలి. బడిబయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలి. ప్రభుత్వ విద్యతో పాటు విద్యార్థులకు అందిస్తున్న పథకాలను తల్లిదండ్రులకు వివరించాలి. పాఠశాలల సమీప అంగన్‌వాడీ కేంద్రాల్లో పాఠశాల వయస్సుగల పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను గుర్తించి వాటిల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి ప్రవేశాలను గణనీయంగా పెంచాలి. బాలిక విద్యకున్న ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించి బాలికలను పాఠశాలలకు రెగ్యులర్‌గా వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. విద్యాహక్కుచట్టంపై తల్లిదండ్రులతో పాటు ఆవాస ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పాఠశాలల్లో జరిగే ప్రతీ సమావేశానికి హాజరయ్యే విధంగా అవగాహన కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ విద్య కంప్యూటర్ ఎడ్యుకేషన్ తదితర అంశాలను తల్లిదండ్రుకు తెలియజెప్పాలి.